# పెన్ పవర్

11th YEAR ANNIVERSARY — 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 70 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల ఆదివారం 16 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :70 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA SUN 16 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## విశాఖ సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం...

### 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు

- విశాఖలో విజయవంతంగా ముగిసిన సీఐఐ భాగస్వామ్య సదస్సు
- మూడు రోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పందాలు
- అంచనాలకు మించి 30 శాతం అధికంగా తరలివచ్చిన పెట్టుబడులు
- ఈ ఒప్పందాల ద్వారా 16.31 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం
- ఇంధన, పరిశ్రమల, మౌలిక వసతుల రంగాలకు అత్యధిక వాటా
- సగానికి పైగా ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే ఖరారు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఏకంగా రూ.13,25,716 కోట్ల విలువైన పెట్టుబడులపై ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 16,31,188 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**అంచనాలకు మించి పెట్టుబడుల వెల్లువ**

వాస్తవానికి ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం మొదట భావించింది. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. అయితే, పారిశ్రామికవేత్తల నుంచి అనూహ్య స్పందన రావడంతో సదస్సును మరో రోజు పొడిగించాల్సి వచ్చింది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు భారీగా తరలిరావడంతో అంచనాలను మించి ఏకంగా 30 శాతం అధికంగా, అంటే రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ప్రభుత్వ వర్గాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేశారు.

వివరాలు 2లో..

## సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా జగన్ ట్వీట్



- దివంగత నటుడు సూపర్ స్టార్ కృష్ణకు నివాళులర్పించిన వైఎస్ జగన్
- కృష్ణ వర్ధంతి సందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్
- తెలుగు సినిమాకు నూతన మార్గాలు చూపిన గొప్ప నటుడని కితాబు
- ఎన్నో ప్రయోగాలు చేసిన సాహసిగా అభివర్ణన
- ఇండస్ట్రీలో ఎందరికో అండగా నిలిచిన మానవతావాది అని ప్రశంస

వివరాలు 2లో..

## ఏపీలో పెట్టుబడుల సునామీ...

### సెమీకండక్టర్ల నుంచి షిప్ యార్డ్ వరకు కీలక ఒప్పందాలు

- ఏపీలో సెమీకండక్టర్, చిప్ డిజైనింగ్ యూనిట్ ఏర్పాటుకు సిలికాన్ జెన్ కు ఆహ్వానం
- క్వాంటం టెక్నాలజీలో దేశానికి ఏపీ మార్గదర్శనం చేస్తుందన్న మంత్రి లోకేశ్
- రూ.5 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ షిప్ బిల్డింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు గోవా షిప్ యార్డ్స్ సుముఖత
- అమరావతిలో 12 ఎకరాల్లో ఏఐఎఫ్ఎఫ్ ఫుట్ బాల్ స్టేడియం నిర్మాణం
- పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులకు జెలెస్ట్రా పవర్ కు విజ్ఞప్తి
- శ్రీకాకుళం ఎయిర్ పోర్టు నిర్మాణానికి ఏఏఐ, ఏపీఏడీసీ మధ్య కీలక ఒప్పందం



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి పథంలో నడిపించేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తోంది.

వివరాలు 2లో..

## సీఐడీ విచారణకు హాజరైన రానా, యాంకర్ విష్ణుప్రియ

- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో వేగవంతమైన విచారణ
- రానా, విష్ణుప్రియ స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసిన అధికారులు
- ఇప్పటికే నటుడు ప్రకాశ్ రాజ్‌ను విచారించిన సీఐడీ



**పెన్ పవర్ డెస్క్:**ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో సీఐడీ దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, యాంకర్ విష్ణుప్రియ ఈరోజు సీఐడీ సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో అధికారులు వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు. యాంకర్ విష్ణుప్రియ మూడు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్

వివరాలు 2లో..

## అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలుచేస్తున్నది ఎవరు? మీరే గమనించండి

- కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల విమర్శలు
- జగన్ హయాంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేశామని వెల్లడి
- ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్యాన్ని పేదలకు దూరం చేస్తోందని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తమ అధినేత జగన్మోహన్ రెడ్డి విశాఖను బెంగుళూరు,

వివరాలు 2లో..

## కులతత్వ విషం, ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారు

- దశాబ్దకాలంగా ఓటములపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన
- మాజీ ప్రధానులతో పని చేసిన కాంగ్రెస్ సీనియర్లు రాహుల్ గాంధీ తీరుతో అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్య
- కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని ప్రజలు తిరస్కరిస్తారని మరోసారి రుజువైందన్న మోదీ



**పెన్ పవర్ డెస్క్:**కులతత్వ విషాన్ని చిమ్మేవారిని, ముస్లిం లీగ్-మావోయిస్టు భావజాలం కలిగిన వారిని బీహార్ ప్రజలు తిరస్కరించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సూరత్‌లో స్థిరపడిన బీహారీలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, దశాబ్దకాలంగా ఓటములపై కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్‌ను ప్రజలు

వివరాలు 2లో..

## ముఠాల మూలాలు తేల్చండి..

### విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కళ్యాణ్ సీరియస్


- విశాఖ గోమాంసం నిల్వలపై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్
- ముఠాల మూలాలను వెంటనే తేల్చాలని పోలీసులకు ఆదేశం
- నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- పోలీస్ కమిషనర్‌తో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరణ
- కోల్డ్ స్టోరేజీలో 1.89 లక్షల కిలోల గో మాంసం స్వాధీనం



వివరాలు 2లో..

## విశాఖ సదస్సులో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించడంలేదంటబ్బా!

- పవన్ కల్యాణ్‌పై అంబటి రాంబాబు సెటైర్
- విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్‌కు పవన్ ఎందుకు రాలేదని ప్రశ్న
- చంద్రబాబు, లోకేశ్‌లను కూడా తన పోస్టుకు ట్యాగ్ చేసిన అంబటి
- సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన అంబటి వ్యాఖ్యలు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సును ప్రస్తావిస్తూ


వివరాలు 2లో..

## 'ఐ-బొమ్మ' ద్వారా వందల కోట్లు ఆర్జించిన ఇమ్మడి రవి!

- ఐ-బొమ్మ వెబ్‌సైట్ ప్రధాన నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్
- హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- కరీబియన్ దీవుల నుంచి పైరసీ నెట్‌వర్క్ నిర్వహణ
- ఐ-బొమ్మ వల్ల ఇండస్ట్రీకి రూ.22 వేల కోట్ల నష్టం అంచనా
- నిందితుడి ఫ్లాట్‌లో హార్డ్ డిస్కులు, హెచ్‌డీ ప్రింట్లు స్వాధీనం
- రెండు రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తామన్న పోలీసులు



వివరాలు 2లో..




**పెన్ పవర్ డెస్క్:**తెలుగు సినీ పరిశ్రమను దశాబ్దాలుగా పట్టి పీడిస్తున్న పైరసీ భూతాన్ని అంతమొందించే దిశగా హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గట్టి దెబ్బకొట్టారు. కొత్త సినిమాలు విడుదలైన గంటల వ్యవధిలోనే హెచ్‌డీ ప్రింట్లను ఉచితంగా అందిస్తూ నిర్మాతలకు కంటి మీద కునుకు లేకుండా చేసిన 'ఐ-బొమ్మ' వెబ్‌సైట్ ప్రధాన నిర్వాహకుడు, సూత్రధారి ఇమ్మడి రవిని అరెస్టు చేశారు. ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ చేరుకున్న అతడిని, కూకట్‌పల్లిలోని రెయిన్ విస్టా అపార్ట్‌మెంట్‌లో నవంబర్ 14న చాకచక్యంగా అదుపులోకి

## ఏపీ పాలసీలు అద్భుతం...

### సీఎం చంద్రబాబును ప్రశంసించిన రేమాండ్స్ గ్రూప్



వివరాలు 2లో..

- శ్రీసిటీకి అదనంగా 6 వేల ఎకరాల భూమి కేటాయింపు
- సీఐఐ సదస్సులో వెల్లువెత్తిన పెట్టుబడులు
- రాయలసీమలో రూ.1201 కోట్లతో రేమాండ్స్ గ్రూప్ మూడు ప్రాజెక్టులు
- 18 నెలల కాలంలో రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్న సీఎం
- శ్రీసిటీలో రూ.2320 కోట్ల విలువైన కొత్త ఒప్పందాలు
- ఏపీలో పరిశ్రమలకు అనుమతులు వేగంగా వస్తున్నాయన్న రేమాండ్స్ గ్రూప్

## ఎడిటర్ వ్యూ

## విశాఖ సదస్సులో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించడంలేదంటబ్బా!

- మొదటి పేజి తరువాయి
ఆయనపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు.తన అధికారిక ఎక్స్ ఖాతాలో అంబటి రాంబాబు నేడు ఓ పోస్ట్ పెట్టారు. "విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన %జ××% సమ్మిట్‌లో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా! అని ఆయన ప్రశ్నించారు. ఈ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు పవన్ కల్యాణ్‌ను కూడా ఆయన ట్యాగ్ చేశారు.

### కులతత్వ విషం, ముస్లింలీగ్-మావోయిస్టు

## కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారు

- మొదటి పేజి తరువాయి
తిరస్కరించారని ఆయన అన్నారు.మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో పనిచేసిన కాంగ్రెస్ జాతీయ నాయకులు కూడా రాహుల్ గాంధీ వ్యవహారశైలితో తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షాలు, కార్యకర్తలకు కూడా పరాజయం గురించి వివరించే పరిస్థితి ఆ పార్టీలో లేదని ఆయన విమర్శించారు.

ఈవీఎంలు, ఎన్నికల సంఘం, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిందించే సులభ మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంచుకుందని ఆయన అన్నారు. కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని ప్రజలు తిరస్కరిస్తారని బీహార్ ఎన్నికలు మరోసారి రుజువు చేశాయని ఆయన అన్నారు. దళితులు అధికంగా ఉండే 38 స్థానాల్లో ఎన్డీయే 34 స్థానాలను గెలుచుకుందని ఆయన తెలిపారు.

## ఏపీలో పెట్టుబడుల సునామీ...

- మొదటి పేజి తరువాయి
ముఖ్యంగా టెక్నాలజీ, పారిశ్రామిక, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం వేదికగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. మరోవైపు, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకమైన శ్రీకాకుళం ఎయిర్ పోర్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పందం కుదరడం విశేషం.

**టెక్నాలజీలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టే దిశగా...**

క్వాంటం టెక్నాలజీ రంగంలో దేశాన్ని ముందుండి నడిపించే సత్తా ఆంధ్రప్రదేశ్‌కు ఉందని మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో 'ఆత్మనిర్భర్ క్వాంటం' అంశంపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఏదైనా అమలు చేయాలంటే ముందు ఒక కల ఉండాలి. మేం కేవలం కలలు కనడమే కాదు, వాటిని సాకారం కూడా చేస్తాం. అందుకే దేశంలోనే తొలిసారిగా క్వాంటం మిషన్, యాక్షన్ ప్లాన్, రోడ్ మ్యాప్ రూపొందించాం" అని అన్నారు.

అమరావతిలో ఏర్పాటు చేయనున్న 'క్వాంటం వ్యాలీ'కి నాలుగు మూలస్తంభాలు ఉన్నాయని, అవి.. క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, ప్రతిభావంతులైన ఎకోసిస్టమ్ నిర్మాణం, హార్డ్‌వేర్ తయారీ అని వివరించారు. ఈ కార్యక్రమంలోనే ఆంధ్రప్రదేశ్ క్వాంటం కంప్యూటింగ్ పాలసీ (2025-30)ని విడుదల చేశారు. అనంతరం క్వాంటం టెక్నాలజీ రంగంలో 23 సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి.ఇదే క్రమంలో, ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్, సెమీకండక్టర్ల తయారీలో ప్రసిద్ధిగాంచిన సిలికాన్ జెన్ సంస్థ చైర్మన్ చీదా చిదంబరంతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో సెమీకండక్టర్ల ఫ్యాబ్రికేషన్ (ఫ్యాబ్) యూనిట్, చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ ఐటీ, సెమీకండక్టర్స్ పాలసీ 2.0 దేశంలోనే అత్యుత్తమ ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు. దీనిపై చిదంబరం సానుకూలంగా స్పందిస్తూ, AI GPU\T, %CPUలు, హై-బ్యాండ్‌విడ్త్ మెమరీ వంటి అధునాతన భాగాల తయారీపై తమకు ఆసక్తి ఉందని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**గోవా షిప్ యార్డ్స్ ప్రాజెక్ట్స్ హెడ్ ఆదికేష్ వాసుదేవన్‌తో మంత్రి లోకేశ్ భేటీ**

రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడంలో భాగంగా గోవా షిప్ యార్డ్స్ ప్రాజెక్ట్స్ హెడ్ ఆదికేష్ వాసుదేవన్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ఏపీలో ఇంటిగ్రేటెడ్ షిప్ బిల్డింగ్ రిపేర్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు సంస్థను అభినందించారు. దీని ద్వారా సుమారు 20 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆదికేశ్ తెలిపారు. భారత నావికాదళం, తీర రక్షక దళానికి తమ సంస్థ సేవలు అందిస్తోందని, 1057 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం ఉన్న ఏపీలో పెట్టుబడి పెట్టడం సరైన నిర్ణయమని మంత్రి పేర్కొన్నారు.అలాగే, పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు జెలెస్ట్రా పవర్ సీఈఓ పరాగ్ శర్మతో లోకేశ్ భేటీ అయ్యారు. సోలార్ ప్యానెళ్లు, విండ్ టర్బైన్ భాగాలు, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్ కోసం ఏపీలో ఒక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోర్టుకు సమీపంలో యూనిట్ ఏర్పాటు చేస్తే ఎగుమతులకు సులభంగా ఉంటుందని సూచించారు. రాష్ట్రంలో ఉన్న విశాలమైన తీరప్రాంతం, రోడ్డు, రైల్వే కనెక్టివిటీ, త్వరలో అందుబాటులోకి రానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.

**అమరావతిలో ఫుట్‌బాల్ స్టేడియం**

పారిశ్రామిక రంగంతో పాటు క్రీడారంగ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ చైర్మన్ కల్యాణ్ చౌబేతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. అమరావతిలో 12 ఎకరాల విస్తీర్ణంలో AIFF ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించనున్నట్లు చౌబే ప్రకటించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచి ఫుట్‌బాల్‌ను ప్రోత్సహించేందుకు పీఈటీలకు శిక్షణ ఇచ్చేందుకు పాఠశాల విద్యాశాఖతో కలిసి పనిచేస్తామని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటీవల డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో 3 శాతం రిజర్వేషన్ కల్పించామని మంత్రి గుర్తుచేశారు.

**శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణం**

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఊతమిచ్చేలా శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI), ఏపీ ఎయిర్ పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (%APADC%) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఎయిర్ పోర్టు నిర్మాణంతో ఉత్తరాంధ్రలో కనెక్టివిటీ పెరిగి పర్యాటక, ఆర్థిక రంగాలు అభివృద్ధి చెందుతాయని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతోందని, త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు.

# విశాఖ సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం...

- మొదటి పేజి తరువాయి
దీనికి కొనసాగింపుగా, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి స్వయంగా సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించారు. ఈ కృషి ఫలించి భాగస్వామ్య సదస్సు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది.

**ముఖ్యమంత్రి సమక్షంలో అధిక శాతం ఒప్పందాలు**

మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు కూడా తమ వంతు కృషి చేసి 490 ఎంఓయూల ద్వారా రూ.5,62,506 కోట్ల పెట్టుబడులను సాధించారు. సదస్సులో తొలి రోజు రూ.3.65 లక్షల కోట్లు, రెండో రోజు రూ.3.49 లక్షల కోట్లు, చివరి రోజు రూ.48,430 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి.

**ప్రధాన రంగాలకు పెద్దపీట**

ఈ సదస్సు ద్వారా మొత్తం 12 కీలక రంగాల్లోకి పెట్టుబడుల ప్రవాహం రానుంది. ఇందులో ఇంధన, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాలు అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి. రంగాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:

విద్యుత్ రంగం - రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు %-% 2,66,722 మందికి ఉద్యోగాలు

పరిశ్రమలు %-% రూ. 2,80,384 కోట్ల పెట్టుబడులు %-% 5,19,083 మందికి ఉద్యోగాలు

మౌలిక వసతులు %-% రూ. 2,01,758 కోట్ల పెట్టుబడులు %-% 3,06,649 మందికి ఉద్యోగాలు

ఐటీఈ అండ్ సీ %-% రూ. 1,59,467 కోట్ల పెట్టుబడులు - 2,96,315 మందికి ఉద్యోగాలు

ఏపీ సీఆర్డీఏ %-% రూ. 48,711 కోట్ల పెట్టుబడులు %-% 41,625 మందికి ఉద్యోగాలు

టూరిజం %-% రూ. 21,036 కోట్ల పెట్టుబడులు %-% 1,05,804 మందికి ఉద్యోగాలు

ఫుడ్ ప్రాసెసింగ్ %-% రూ. 13,008 కోట్ల పెట్టుబడులు - 47,390 మందికి ఉద్యోగాలు

పట్టణాభివృద్ధి %-% రూ. 4,944 కోట్ల పెట్టుబడులు - 12,150 మందికి ఉద్యోగాలు

టెక్స్ టైల్స్ %-% రూ. 4,490 కోట్ల పెట్టుబడులు - 8,450 మందికి ఉద్యోగాలు

వైద్యారోగం %-% 4,208 కోట్ల పెట్టుబడులు %-% 24000 మందికి ఉద్యోగాలు

విద్యా రంగం %-% రూ. 4,359 కోట్ల పెట్టుబడులు - 3,000 మందికి ఉద్యోగాలు

ఇతర శాఖలు %-% రూ. 50,000 కోట్ల పెట్టుబడులు

మొత్తం మీద, విశాఖ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వానికి లభించిన గొప్ప విజయంగా నిలుస్తోంది. ఈ ఒప్పందాలు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలిస్తే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారడంతో పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ముఠాల మూలాలు తేల్చండి..

విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ దందా వెనుక ఉన్న ముఠాల మూలాలను తక్షణమే వెలికితీయాలని విశాఖ పోలీసులను ఆయన ఆదేశించారు. ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఘటన వెలుగులోకి రాగానే ఆయన నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్ఐ అధికారులు మిత్రా కోల్డ్ స్టోరేజీలో జరిపిన దాడుల్లో 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకుని, కేసును పోలీసులకు అప్పగించినట్లు కమిషనర్ పవన్ కల్యాణ్‌కు వివరించారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. ఈ మాంసాన్ని ఎక్కడి నుంచి సేకరించారు, ఎక్కడికి తరలించాలని చూశారు, అనుమతుల్లో ఎలాంటి ఉల్లంఘనలు జరిగాయనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని కమిషనర్ పేర్కొన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అక్రమ గోవధ, గోమాంసం విక్రయాలు, ఎగుమతులను ఏ రూపంలోనూ సహించేది లేదని పవన్ తేల్చిచెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం గోవధ నిషేధంపై ఎంత పటిష్టంగా పనిచేస్తుందో ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. గతంలో తన దృష్టికి రాగానే పిఠాపురంలోని జంతు వధశాలను మూసివేయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## ఏపీ పాలసీలు అద్భుతం...

### సీఎం చంద్రబాబును ప్రశంసించిన రేమాండ్స్ గ్రూప్

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి పథంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక టౌన్‌షిప్‌గా ఉన్న శ్రీసిటీకి అదనంగా 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్టు వెల్లడించారు. శ్రీసిటీని రాష్ట్ర అభివృద్ధికి ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. సదస్సు రెండో రోజైన శనివారం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై తన దార్శనికతను ఆవిష్కరించారు.

సీఐఐ సదస్సు నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు, రేమాండ్స్ గ్రూప్‌కు చెందిన 3 ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, శ్రీసిటీలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన 5 కంపెనీలను లాంఛనంగా ప్రారంభించారు. శ్రీసిటీలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "భారతదేశంలోనే

అత్యుత్తమ పారిశ్రామిక టౌన్‌షిప్ శ్రీసిటీ. డైకెన్, ఇసుజు, క్యాడ్బరీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇక్కడి నుంచే తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు శ్రీసిటీకి రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాలకు చెందిన హెల్త్‌కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాల కంపెనీల నుంచి రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చాం" అని తెలిపారు.గత రెండు రోజులుగా జరిగిన సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, మొత్తంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని చంద్రబాబు వివరించారు. "త్వరలోనే శ్రీసిటీకి మరో 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. రాబోయే రోజుల్లో 50కి పైగా దేశాలకు చెందిన కంపెనీలు శ్రీసిటీ నుంచి పనిచేస్తాయి. తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగాలు లభించి, శ్రీసిటీ ఒక అభివృద్ధి మోడల్‌గా మారుతుంది. దీని సమీపంలోనే ఒక ఎయిర్‌స్ట్రిప్ నిర్మించే ఆలోచన కూడా ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం శ్రీసిటీ తరహా మోడల్స్ రాష్ట్రంలో మరిన్ని రావాలి. దేశంలోనే తొలిసారిగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఏపీ ప్రభుత్వం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తోంది. 2028 నాటికి శ్రీసిటీని దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**రాయలసీమ అభివృద్ధికి బాటలు.. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం**

రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. "2014-19 మధ్య కాలంలోనే కియా కార్ల ఫ్యాక్టరీని సీమకు తెచ్చాం. ఇప్పుడు అదే ప్రాంతంలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్లు కూడా రాబోతున్నాయి. అనంతపురం జిల్లాకు రేమాండ్స్ సంస్థ రావడం శుభపరిణామం. కియా సమీపంలోనే రేమాండ్స్ ఆటో కాంపోనెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. రేమాండ్స్ సంస్థ 2027 నాటికి తమ ప్రాజెక్టులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. విమానాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రేమాండ్స్ ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయం" అని అన్నారు.

**ఏపీ పాలసీలు భేష్: రేమాండ్స్ గ్రూప్ ప్రశంస**

రేమాండ్స్ గ్రూప్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ ప్రతినిధి గౌతమ్ మైనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. "ఏపీలో పరిశ్రమలకు అనుమతులు చాలా వేగంగా లభిస్తున్నాయి. ఇక్కడి పారిశ్రామిక విధానాలు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మేము ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లోకి అడుగుపెట్టాం. ఈ రంగాల్లో మా గ్రూప్ మరింత బలోపేతం అవుతుంది" అని ఆయన వివరించారు.

**రూ.3,500 కోట్లకు పైగా కొత్త పెట్టుబడులు**

రేమాండ్స్ గ్రూప్ రాష్ట్రంలో మొత్తం రూ.1,201 కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనుంది. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అపారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్లను నెలకొల్పనుంది. వీటి ద్వారా ప్రత్యక్షంగా 6,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

మరోవైపు, శ్రీసిటీలో ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా రంగాల్లో 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.2,320 కోట్ల విలువైన ఎంఓయూలు కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా మరో 12,365 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె.విజయానంద్, శ్రీసిటీ ఎండీ రవి సానారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా జగన్ ట్వీట్

దివంగత నటుడు, పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని పంచుకు న్నారు. కృష్ణ కేవలం గొప్ప నటుడే కాదని, తెలుగు సినీ పరిశ్రమకు సరికొత్త మార్గాలు చూపిన గొప్ప ప్రయోగశీలి అని కొనియాడారు."తెలుగు సినీ పరిశ్రమకు నూతన పంథాలు చూపించి, కోట్లాది మంది అభిమానాన్ని చూరగొన్న గొప్ప నటుడు పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ గారు. ఎప్పుడూ కొత్తదనాన్ని అన్వేషించిన ప్రయోగశీలి ఆయన. తెలుగు సినీ పరిశ్రమలో ఎంతోమందిని ఆదుకున్న గొప్ప మానవతావాది. కృష్ణ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లు" అని జగన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

కాగా, తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తొలి జేమ్స్‌బాండ్, తొలి కౌబాయ్, తొలి సినిమాస్కోప్, స్టీరియోఫోనిక్ సౌండ్, 70ఎంఎం వంటి ఎన్నో సాహసోపేత ప్రయోగాలకు శ్రీకారం చుట్టిన ఘనత సూపర్ స్టార్ కృష్ణకే దక్కుతుంది. ఆయన వర్ధంతి సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు అభిమానులు కూడా ఆయనను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నారు.

## సీఐడీ విచారణకు హాజరైన రానా, యాంకర్ విష్ణుప్రియ

- మొదటి పేజి తరువాయి
చేసినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. విచారణలో భాగంగా ఆమె తన బ్యాంకు ఖాతా వివరాలతో పాటు, బ్యాంక్ స్టేట్‌మెంట్లను కూడా సిట్ అధికారులకు సమర్పించినట్లు తెలిసింది. ఈ ప్రమోషన్ల కోసం చేసుకున్న ఒప్పందాలు, వాటి ద్వారా పొందిన ఆదాయంపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు.ఈ కేసులో మొత్తం 29 మంది టాలీవుడ్ సినీ ప్రముఖులపై కేసులు నమోదయ్యాయి. వీరిలో రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, శ్రీముఖి వంటి వారు ఉన్నారు. రెండు రోజుల క్రితమే నటుడు ప్రకాశ్ రాజ్ కూడా సిట్ ఎదుట హాజరై తన వాంగ్మూలాన్ని ఇచ్చారు.హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా సీఐడీ సిట్ ఈ కేసు దర్యాప్తును చేపట్టింది. రాబోయే రోజుల్లో మరికొంతమంది సెలబ్రిటీలను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలుచేస్తున్నది ఎవరు? మీరే గమనించండి

- మొదటి పేజి తరువాయి
చెన్నై, హైదరా బాద్‌తో పోటీపడే నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. కానీ కూటమి నేతలు అధోగతి పాలుచేస్తున్నారని వ్యాఖ్యానించారు."బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ తో పోటీపడే విధంగా విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తానని జగన్ గారు చెప్పారు. పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి విద్య మాత్రమే... అని భావించి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. విద్య , వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేశారు.కట్ చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒకవైపు కల్తీ మద్యాన్ని విస్తరించి, విద్య, వైద్యాన్ని పేద మధ్యతరగతి ప్రజలకు దూరం చేశారు. దీనికి తోడుగా విశాఖ బీచ్ లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే సౌకర్యాన్ని కల్పించి , గోవాతో పోటీ పడే విధంగా విశాఖ బీచ్ ఉండాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అంటున్నారు! రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలు చేస్తున్నది ఎవరు? మీరే గమనించండి!" అంటూ శ్యామల సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## 'ఐ-బొమ్మ' ద్వారా వందల కోట్లు ఆర్జించిన ఇమ్మడి రవి!

- మొదటి పేజి తరువాయి
తీసుకున్నారు. ఈ అరెస్టుతో పైరసీ సామ్రాజ్యంలో అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటైన ఐ-బొమ్మ కార్యకలాపాలకు అడ్డుకట్ట పడినట్లయింది.

**పక్కా ప్లాన్‌తో పోలీసుల ఆపరేషన్**

విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి, కరీబియన్ దీవులను కేంద్రంగా చేసుకుని ఐ-బొమ్మ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుడు ఫ్రాన్స్ నుంచి నగరానికి వస్తున్నాడన్న పక్కా సమాచారంతో సైబర్ క్రైమ్ పోలీసులు నిఘా పెట్టారు. అతడు కూకట్‌పల్లిలోని తన నివాసానికి చేరుకోగానే దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. రవి ఫ్లాట్‌లో జరిపిన సోదాల్లో కీలకమైన హార్డ్ డిస్క్‌లు, శక్తివంతమైన కంప్యూటర్లు, సర్వర్లకు సంబంధించిన సమాచారం, ఇంకా అప్‌లోడ్ చేయని కొన్ని తాజా సినిమాల హెచ్‌డీ ప్రింట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా ఐ-బొమ్మ సర్వర్‌లను కూడా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ అరెస్టుతో ఐ-బొమ్మ వెబ్‌సైట్‌కు కంటెంట్ అప్‌లోడ్ చేసే ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది.

**రూ.22 వేల కోట్ల నష్టం.. భారీ పైరసీ సామ్రాజ్యం**

ఐ-బొమ్మ ద్వారా ఇమ్మడి రవి వందల కోట్ల రూపాయలు ఆర్జించినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేవలం తెలుగు సినిమాల పైరసీ ద్వారానే సినీ పరిశ్రమకు దాదాపు రూ.22 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. ఈ వెబ్‌సైట్‌పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి. గతంలో తెలుగు ఫిల్మ్ యాంటీ-పైరసీ విభాగం ఫిర్యాదు చేసినప్పుడు, ఐ-బొమ్మ నిర్వాహకులు తమను పట్టుకోవడం అసాధ్యమంటూ పోలీసులకు బహిరంగంగానే సవాలు విసిరారు. ఈ సవాలును సీరియస్‌గా తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించారు. గతంలో ఈ నెట్‌వర్క్‌కు చెందిన కొందరు ఏజెంట్లను కూడా అరెస్టు చేసినట్లు సమాచారం.

**లోతుగా దర్యాప్తు.. వెలుగులోకి మరిన్ని నిజాలు?**

ప్రస్తుతం ఇమ్మడి రవిని పోలీసులు విచారిస్తున్నారు. ఈ పైరసీ నెట్‌వర్క్‌ను అతడు ఒక్కడే నడిపాడా? లేక అతని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? దేశవిదేశాల్లోని అతని నెట్‌వర్క్ ఏ స్థాయిలో విస్తరించింది? అనే కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు. మరో రెండు రోజుల్లో విచారణ పూర్తి చేసి, పూర్తి వివరాలను మీడియాకు వెల్లడిస్తామని సైబర్ క్రైమ్ అధికారులు తెలిపారు. ఏదేమైనా, ఈ అరెస్టు సినిమా పరిశ్రమకు పెద్ద ఊరటనిచ్చింది. పైరసీపై సుదీర్ఘకాలంగా చేస్తున్న పోరాటంలో ఇది ఒక కీలక విజయంగా సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## ఉత్తమసేవా అవార్డు అందుకొన్న జిక్రియా



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 15,** నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ శనివారం పట్టణంలో నిర్వహించిన మొదటి సంవత్సరం వేడుకలకి హాజరైన పలమనేరు న్యాయమూర్తి లిఖిత చేతుల మీదుగా జిల్లా ఇంచార్జి జిక్రియా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఎన్.హెచ్.ఆర్.సి.సి.ఎఫ్ సంస్థలో తమదైన శైలిలో సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న ఆయనను న్యాయమూర్తి ప్రశంసా పత్రం,మెడల్ అందించి దుశ్శాలువ కప్పి సన్మానించారు.ఇందులో గంగవరం సీఐ ప్రసాద్,రాష్ట్ర ఎన్.హెచ్.సి.ఆర్.సి.నాయకులు మాదేశ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద్రా-స్వర్ణాంధ్ర ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 15,** పరిశుభ్ర పలమనేరు సాధించే సంకల్పానికి నియోజకవర్గ ప్రజలందరూ కట్టుబడి ఉందామని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పిలుపునిచ్చారు.స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వ్యక్తిగత మరియు సామూహిక పరిశుభ్రత కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన అధికారులు మరియు ప్రజలచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుద్ధ ఆంధ్రప్రదేశ్ సాధించటానికి సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ సామూహిక పరిశుభ్రత, ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మునిరాజు,కౌన్సిలర్లు సునీతా నాగరాజు, కిరణ్,బిఆర్సి కుమార్, టీడీపీ నాయకులు ఆర్బిసీ కుట్టి,ఖాజా, లోకేష్,చిన్ని,రమేష్, సుదర్శన్ బాలాజీ, భాస్కర్,వెంకటరమణ,మహిళా నాయకురాళ్లు ప్రమీలమ్మ,మురాదు లతో పాటు పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు నరసింహులు,సీతారామయ్య,నారాయణ తదితరులున్నారు.

## శరీరంపై స్పర్శలేని మచ్చలు ఏర్పడితే అశ్రద్ధ వహించవద్దు



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 15,**శరీరంపై స్పర్శలేని మచ్చలు ఏర్పడితే అశ్రద్ధ వహించ వద్దని వైద్యురాలు సుధారాణి అన్నారు.శనివారం రూరల్ పరిధిలోని కొలమాసనపల్లె ప్రాధమిక ఆరోగ్యకేంద్రం నందు ఆరోగ్య సిబ్బందికి లెప్రొసీ కేస్ డిటక్షన్ క్యాంపెన్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ..చర్మముపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు,పొడలు ఉన్నా,లావుగా నొప్పితో కూడిన నరములు ఉన్నా,లేదా కాళ్ళు లేదా చేతుల కండరాలతో బలహీనత ఏర్పడినా చేతులు,పాదాలు, నరములలో తిమ్మిర్లుగా అనిపించడం,నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలోపాదాలలో ఉండటం,చెవి తమ్మెలు మందంగా మారి పోవడం,చర్మముపై చెవి తమ్మెలపై బుడిపెలు ఉండటం,కాళ్ళ నుండి చెప్పులు జారిపోవడము వంటి లక్షణాలు ఉంటే అది లెప్రొసీ కావచ్చని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల నవంబరు 17 నుండి 30వ తేదీ వరకూ ఇంటింటి సర్వే నిర్వహించి అటువంటి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించాలని, అలాగే వాటిపై ప్రచారం నిర్వహించాలని,అందుకు సంబంధించిన గోడపత్రికను కూడా ఆమె ఆవిష్కరించారు.కార్యక్రమంలో సూపర్ వైజర్ మధు,ఆశలు,ఏ.ఎన్.ఎమ్ లు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ కార్యక్రమంలో గాలి మురళి నాయుడు



**శ్రీకాళహస్తి , పెన్ పవర్ , నవంబర్ 15 :**తొట్టంబేడు మండలంలోని ఇలగనూరు పంచాయతీలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు పాల్గొన్నారు, మొదటి విడతగా ఎకరాకు మూడు బస్తాలు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో కార్డుల పంపిణీ, ఆన్లైన్లో నమోదు కార్యక్రమం ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,
ప్రభుత్వం గుర్తించి త్వరితగతిన రైతులకు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు, ప్రభుత్వం యూరియా కొరత లేకుండా రైతులను ఆదుకుంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రాంబాబు నాయుడు, వట్టికుండల మునిరత్నం నాయుడు, తెలుగు యువత నాయకులు మద్దినేని సురేష్ నాయుడు, అంకయ్య,రైతులు పాల్గొన్నారు.

# ఇంటికో చెట్టు నాటండి - పర్యావరణాన్ని కాపాడండి

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 15.** పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచడం ఒకటే పరిష్కారమని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మోర్ల సుప్రజ మురళి గారు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డి పాళెం మున్సిపాలిటీలోని పెద్దూరులో గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించినటువంటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి ప్రతి పౌరుడు పరిశుభ్రతతో భాగస్వామ్యం కావాలని చైర్ పర్సన్ గా తెలియజేశారు. ప్రతిరోజు శుభ్రంగా ఉండాలని ,స్నానం చేయడం శుభ్రమైన బట్టలు ధరించడం ఎంతో అవసరమని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. పచ్చదనం పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా పచ్చదనం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో చెట్లు నాటారు. అనంతరం పచ్చదనం పెంచడంతో పాటు బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి గారు మాట్లాడుతూ ఇంటికో చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కలుషితమైన వాతావరణంలో నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలంటే చెట్లు నాటి పచ్చదనం పెంచడమే ఏకైక పరిష్కారం అన్నారు. ఇళ్లలోని చెత్తా చెదారాలు ఇతర వ్యర్థ పదార్థాలను వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని ఆమె స్కూల్ విద్యార్థులకు హితవు పలికారు. కాలువల్లో చెత్త చదరాలు వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమలు పెరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. తద్వారా ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాల పడుతున్నారని తెలిపారు. ఇళ్లలోని వ్యర్థ పదార్థాలను డస్ట్ బిన్లలో వేసి పారిశుద్ధ కార్మికులతో సహకరించాలని ఆమె విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే

ప్లాస్టిక్ వాడకాన్ని కూడా పూర్తిగా తగ్గించాలని సూచించారు.అనంతరం ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, వైస్ చైర్మన్ ఎరుటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు కత్తి శ్రీదేవి , తాళ్ల వైష్ణవి , గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ సుజాత, అర్బన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ మనోజ్,ఏఇ, వెంకటేష్, పూజిత, మెప్మా సీఓ నర్మద, ఏఎన్ఎం పద్మ, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు..



## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఆకస్మిక తనిఖీలు

**అధిక రుసుములపై నిఘా, భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు.**



శ్రీకాళహస్తి , పెన్ పవర్,నవంబర్ 15 :శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల సౌకర్యం, పారదర్శకతను మెరుగు పరచాలనే లక్ష్యంతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్నప్రసాద కాంటీన్ ప్రాంతం, భద్రత సిబ్బంది విధులు, క్యూ లైన్ వ్యవస్థతో పాటు ఫోన్%–%బ్యాగ్ భద్రపరచే కౌంటర్లు వంటి కీలక ప్రాంతాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఇటీవలి కాలంలో ఫోన్ – బ్యాగ్ భద్రపరచే కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు రావడంతో, చైర్మన్ గారు అక్కడికే వెళ్లి వివరాలను సేకరించారు. భక్తులతో నేరుగా మాట్లాడి ఎలాంటి అసౌకర్యాలు ఎదురవుతున్నాయో తెలుసుకున్నారు.

**నిఘా కేంద్రాలు కూడా పరిశీలన:**

ఆలయంలో ఏర్పాటు చేసిన నిఘా కేంద్రాలను కూడా చైర్మన్ తనిఖీ చేశారు. భద్రత, క్రమశిక్షణ, క్యూ లైన్ నియంత్రణ, మరియు దళారుల దూకుడును అరికట్టడంలో ఈ నిఘా కేంద్రాల పాత్రను సమీక్షిస్తూ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు.“శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే సామాన్య
భక్తులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. అధిక రుసుములు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు” అని చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ భక్తులకు హామీ ఇచ్చారు.ఆలయ పరిసరాల్లో పారదర్శకత, భక్తుల భద్రత, సౌకర్యం, సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం చంద్రబాబు- ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ...




**సూళ్లూరుపేట, పెన్ పవర్, నవంబర్ 15**
పేదరికంతో ఆరోగ్యపరమైన
ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇబ్బందుల్లో ఉన్న వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (సీ ఎం ఆర్ ఎఫ్) ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా అందిస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. సూళ్లూరుపేట పట్టణంలోని సత్యసాయి కళ్యాణమండపంలో శుక్రవారం ఎమ్మెల్యే కూటమి పార్టీ నాయకులతో కలిసి 84 మంది లబ్ధిదారులకు రూ 79,31,605 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు 230 మంది లబ్ధిదారులకు రూ 2,88,32,581 విలువైన చెక్కులను పంపిణీ చేశామని తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలియజేశారు. పేదరికంతో ఇబ్బందులు పడుతూ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న వారికి వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలియజేశారు. అలాగే నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు తాగునీటి పథకాల అమలకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి పార్టీల నాయకులు,అధికారుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసి చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సంచి సంచి కృష్ణయ్య విజయ్ కుమార్ నాయుడు,పొట్లపూడి రాజేష్,కందల కృష్ణారెడ్డి,పేరం మధు నాయుడు.కాపులూరు చక్రపాణి,వేలూరు చంద్రయ్య పరసా రాజా,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలతో బాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమే



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 15,**పరిసరాలతో బాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమేనని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేసులు అన్నారు. శనివారం ఎస్వీసిఆర్ డిగ్రీకళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అనే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్రనాథరెడ్డి మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వలన అనేక రకాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చు నన్నారు.సమాజంలో కూడా ప్రతివ్యక్తి వ్యర్థపదార్థాలను ఎలాపడితే అలా వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ప్లాస్టిక్ వాడకం చాలా వరకు తగ్గించడం వల్ల క్యాన్సర్ వంటి పాణాంతకమైన వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య,ఐక్యు ఎ.సి కోఆర్డినేటర్ డాక్టర్ బెనజిర్,డాక్టర్ శశికళ, డాక్టర్ జయశంకర్,డాక్టర్ వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.


## బడుగు, బలహీన వర్గాలే తెదేపా కు వెన్నెముక - ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్





**గూడూరు, పెన్ పవర్,నవంబర్,15:**తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే బడుగు బలహీన వర్గాల కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగిందని , పార్టీకి బలహీన వర్గాలు వెన్నెముకగా నిలబడి మేమున్నామంటే అండగా ఎల్లప్పుడూ ఉంటారని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిల్లకూరు మండలం,తమ్మినపట్నం గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయానికి బీసీ వర్గాలకు చెందిన నాయకుడికి ఛైర్మన్గా అవకాశం ఇవ్వడం మా ప్రభుత్వ సామాజిక న్యాయానికి నిదర్శనం అని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా పదవులు పెద్దలకే పరిమితం చేయకుండా, పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలకే గుర్తింపు ఇస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల్లో ఎన్నో అభివృద్ధి%–%సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని ఈ ప్రభుత్వం మాటలు చెప్పేది కాదు %–% చెప్పిన మాట నిలబెట్టే, చేసి చూపించే ప్రభుత్వం అని ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం వరగలి గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్, అక్కడిఎస్ టి కాలనీ వాసులు ఆధార్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గత పర్యటనలో తెలుసుకున్నారు. సమస్యను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శనివారం ప్రత్యేకంగా ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయించి, స్థానిక ఎస్ టి కుటుంబాలకు ఆధార్ కార్డులు అందేలా చర్యలు చేపట్టించారు.
గ్రామస్థులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఫ్డీపీ ముగింపు కార్యక్రమం



గూడూరు, పెన్ పవర్,నవంబర్,15: నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్, గూడూరు లోని ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో “ఫ్లెక్సిబుల్ అండ్ వేరబుల్ యాంటెన్నాస్ ఫర్ బయోమెడికల్ అండ్ ఐఓటీ అప్లికేషన్స్” పేరుతో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నవంబర్ 11 నుంచి 15 వరకు విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆధునిక యాంటెన్నా సాంకేతికతలు, ఫ్లెక్సిబుల్ యాంటెన్నా డిజైన్, బయోమెడికల్ %–% ఐఓటీ అనువర్తనాలు, సిమ్యులేషన్ సాధనాలపై నిపుణులు శిక్షణ ఇచ్చారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఏపీ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 60 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.చివరి రోజు బెంగళూరుకు చెందిన నెక్స్టిరా వేవ్ సీఈఓ డా. శశి కుమార్ ప్రత్యేక హ్యాండ్స్-ఆన్ సెషన్ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కన్వీనర్గా డా. వై. నీరజ, కోఆర్డినేటర్గా డా. పి. జనార్దన్ సాయి కుమార్, కో%–%కోఆర్డినేటర్గా చందలూరు మోహన్ వెంకట శివ ప్రసాద్ పనిచేశారు. కళాశాల డైరెక్టర్ ప్రొ. దత్తాత్రేయ శర్మ, ప్రిన్సిపల్ డా. కే. విశ్వక్సేనా రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గిరిజన కాలనీవాసులకు దుస్తులు పంపిణీ చేసిన తెలుగు మహిళలు





**దొరవారిసత్రం, పెన్ పవర్, నవంబర్ 15:**దొరవారిసత్రం మండలం కొత్తపల్లి కలుజుమిట్ట గిరిజన కాలనీవాసులకు తెలుగు మహిళలు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి చీరలు దుప్పట్లు,పంపిణీ చేశారు. శనివారం కొత్తపల్లి గిరిజన కాలనీవాసులకు తిరుపతి జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు, నాయుడుపేట ఏఎంసి డైరెక్టర్ చెందేటి సుజాత,ఏఎంసీ డైరెక్టర్ తుపాకుల కన్నెమ్మ,నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సంపూర్ణమ్మ, తనయాలి పంచాయతీ మాజీ సర్పంచ్ ప్రమీల,రేవతి, సుజాత,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రాధాకృష్ణయ్య నాయుడు,వెంకటరమణయ్య నాయుడు,వెంకట్రావు లతో కలిసి దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.తమ కాలనీలో కరెంటు సౌకర్యం సరిగా లేదని, తాగునీరు సక్రమంగా రావడం లేదని,రోడ్లు బాగాలేవని కాలనీవాసులు తెలియజేశారు. ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో నిర్మించిన 34 పక్కా ఇళ్లు చేరుకున్నాయని,వర్షం వస్తే ఇళ్లలో ఉండలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో 70 మంది గిరిజన కుటుంబాలు ఉన్నట్లు ఇళ్లు,ఇళ్ల స్థలాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నామని వారు తెలియజేశారు.అనేక ఏళ్లుగా శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి లేక పూరిగుడిసెలో పూజలు నిర్వహించుకుంటున్నామని తెలియజేశారు.తమ సమస్యలు పరిష్కరించి,తమకు న్యాయం చేయాలని గిరిజన వాసులు తెలుగుదేశం పార్టీ నాయకులకు విన్నవించుకున్నారు.దీనితో తెలుగు మహిళా నేతలు, నాయకులు కొత్తపల్లి గిరిజన కాలనీ వాసుల సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కాలనీలో గుడి నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గిరిజన వాసుల ఇళ్ల నిర్మాణ సమస్యలను గృహ నిర్మాణ శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయి గిరిజనులకు ఇళ్లు కట్టించేం దుకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ కి శ్రీ గాయత్రి విద్యార్థులు



**గూడూరు, పెన్ పవర్,నవంబర్,15:**గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన విద్యార్థులు గురు తేజ,మోక్షిత్ రావు అండర్ 14 , అండర్ 17 క్యాటగిరిలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన హాకీ టోర్నమెంట్ నందు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి నవంబర్ 22వ తేదీన చంద్రగిరి లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ కి ఎంపిక కావడంతో విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. స్టేట్ హాకీ టోర్నమెంట్ లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో పాఠశాల ముందు డ్రైనేజీ గుంటలను సరిచేసిన... ఉపాధ్యాయులు రాయపాటి వెంకటేశ్వర్లు



గుంతలు పుడవకముందు..



గుంతలు పూడ్చిన ఉపాధ్యాయుడు

**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 15** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెళ్లకూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ముందు చిన్నపాటి వర్షానికి మురికి నీరు చేరడంతో అటు పాఠశాల ముందు డ్రైనేజీ కాలువ ఉండటంతో అస్తవ్యస్తంగా ఉండేది పిల్లలు బడికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని పలు పత్రికల్లో ప్రచురితమైన ప్రచురితమైన, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రాయపాటి వెంకటేశ్వర్లు స్పందించి తన సొంత నిధులతో పాఠశాల ముందు ఉన్న గుంతలను మట్టితోలించి చదును చేయడం జరిగింది. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆనం అరుణమ్మకు కాకాణి పరామర్శ





**నెల్లూరు పెన్ పవర్ నవంబర్ 15.** ప్రజాపరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ గారి మాతృమూర్తి శ్రీమతి కోడూరు సరస్వతమ్మ ఇటీవల మృతి చెందడంతో, బాలాజీ నగర్ లోని ఆమె నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి, ఆనం విజయకుమార్ రెడ్డి గారు, ఆనం అరుణమ్మ గారి దంపతులను, కుటుంబసభ్యులు శ్రీమతి కాకాణి విజితమ్మ, పూజితమ్మలతో కలిసి పరామర్శించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి

## కనుపూరు కాలువకు 400 క్యూసెకుల నీరు విడుదల....



వెంకటాచలం, (పెన్ పవర్) నవంబర్ 15: సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కనుపూరు కాలువ కు శనివారంరోజు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు నీటి పారుదల శాఖ అధికారులు, సంఘం హెడ్ రెగ్గులేటర్ నుంచి 400 కూసెక్కు ల నీటిని విడుదల చెయ్యడం జరిగింది.కార్యక్రమం లో కనుపూరు కాలువ ప్రాజెక్టు చైర్మన్ వర్ధినేని మస్తాన్ నాయుడు.

పొదలకూరు మండల పార్టీ అధ్యక్షులు మరియు పి ఎ సి ఎస్ చైర్మన్ తలచిరు మస్తాన్ బాబు.వెంకటాచలం మండలం చౌటపాలెం పి ఎ సి ఎస్ చైర్మన్ రావూరు రాధా కృష్ణ మ నాయుడు.మరియు నీటి పారుదల శాఖ అధికారులు ఉన్నారు.

## నాయుడుపేటలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సమావేశం...



**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్15**తిరుపతి జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గ సమావేశము ఈరోజు నాయుడుపేటలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో ఆ సంఘ్ జిల్లా అధ్యక్షుడు జిల్లా ఇండ్ల శశికిరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో 80 శాతం వరకు చెరువులు కాలువలు సక్రమంగా లేవని చెరువులో ఆక్రమణకు గురి అయి ఉన్నాయని జల వరణుల శాఖ, రెవెన్యూ శాఖ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆక్రములకు గురైన చెరువులను వెంటనే గుర్తించి హద్దురాలను కేటాయించాలని అదేవిధంగా ఇరిగేషన్ అధికారులు శ్రద్ధ వహించి రాబోవు వర్షాలను దృష్టిలో పెట్టుకొని సత్వరమే బలహీనంగా ఉన్న కట్టలను, తూములను పటిష్ట పరచాలని పంట కాలవలను సక్రమంగా ని టిపారుదల ఉండేటట్టు తగు చర్యలు తీసుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా రైతులకు యూరియా పంపిణీ విషయంలో వ్యవసాయ అధికారులు రైతులను తిప్పుకోకుండా మూడుసార్లు ఇచ్చేది ఒకేసారిగా ఇస్తే ప్రయోజనకరంగా ఉంటుందని రవాణా ఖర్చులు తగ్గుతాయని ఒకేసారి మొత్తం ఇస్తే సకాలంలో యూరియా పంటలకు వేసుకోవడానికి ఉంటుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా రబీలో వేసే వేరుశనగ తిరుపతి జిల్లాలోని తిరుపతికి తూర్పు మండలాలు అత్యధికంగా వేరుశనగను రబీలో సాగు చేస్తారని. మిగతా మండలాల్లో కూడా అక్కడక్కడ వేరుశనగను వేసుకుంటారని. అయితే ఇంతకు ప్రభుత్వం సబ్సిడీ ధరను నిర్ణయించి రైతులకు అందుబాటులో ఉంచాలని కోరడం జరిగింది. ముందా తుఫాన్ పంట నష్టపోయిన రైతులకు గత ఏడాది పెంజల్ తుఫానుకు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ నే నష్టపరిహారాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలోని కేవీపురం మండలంలో ఈనెల ఆరో తేదీన రాయల చెరువుకు గండిపడి జలదిగ్బంధంలో నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవడంతోపాటు మూగజీవాలు చనిపోయిన, కొట్టుకుపోయిన మూగజీవాలకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని నీటి ప్రవాహ ఉధృతికి ఇసుక మేటలు పడిన పంట భూములు, పంటలకు న ష్టపరిహారం చెల్లించాలని రాయలచెరువు గండీని వెంటనే పుడచ్చాలని రైతులకు పంటలు పండించుకొనుటకు పత్యాన్మయ ఏర్పాట్లు చేసి సాగునీటి వసతి కల్పించాలని ప్రభుత్వం తరపున స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు ఏర్పాట్లు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి పాదర్తి.రాజారెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజర్ శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఇండ్ల శశికిరణ్, జిల్లా కోశాధికారి మునెయ్య, పెళ్లకూరు మండల అధ్యక్షులు ప్రసాద్, నాయుడుపేట మండల అధ్యక్షులు సుందరయ్య, ఓజిలి మండల అధ్యక్షులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ






**పెన్ పవర్ బ్యూరో నవంబర్ 15**శనివారం స్థానిక కర్లపాలెం ఉన్నత పాఠశాలను బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు, విద్యార్థుల యొక్క స్థాయిని పరిశీలించారు అనంతరం మధ్యాహ్న భోజనాన్ని, పప్పు చెక్కలను, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మండల పరిధిలో ఉన్న కే పి స్కూల్ ని, ఎంవీ రాజుపాలెం ఉన్నత పాఠశాలను కూడా ఆయన దర్శించారుపాఠశాలను ఉన్నతగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకి సూచనలు ఇచ్చారు. మరియు విద్యార్థులనుఉ సాంకేతిక విద్యను,

నైతిక విద్యను కూడా విద్యార్థులకి బోధించాలని సూచించారు

ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజని , ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ , ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బోలా శంకరుని దర్శించుకున్న రాష్ట్ర మీడియా ప్రతినిధి శ్రీధర్ వర్మ.



**శ్రీ కాళహస్తి , పెన్ పవర్ ,నవంబర్ 15 :**శ్రీకాళహస్తి ఆలయంలో శనివారం పురస్కరించుకొని ఆలయంలో దర్శనానికి వచ్చారు ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి దర్శనానికి వచ్చిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాళహస్తి నియోజవర్గ నాయకులు పాల్గొని, స్వామివారి జ్ఞాన ప్రసనాంబ సమేత శ్రీకాళహస్తి స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చారుదర్శించి ఏర్పాటు చేశారు.శ్రీకాళహస్తి శాసనసభ్యులు పిఏశ్రీనివాసులు నాయుడు టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పోలూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేసిన AMC వైస్ చైర్మన్ కిలారి గోపి యాదవ్..






**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 15**కూటమి ప్రభుత్వం రైతులుకు అందించే సబ్సిడీ యూరియా బస్తాలు ని గౌరవ సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు... పెళ్లకూరు మండలం, తాల్వాయిపాడు పంచాయతీ నందు AMC వైస్ చైర్మన్ కిలారి గోపీ యాదవ్ అగ్రికల్చర్ సిబ్బంది షేక్ రాహుల్ తో కలిసి రైతులుకి యూరియా బస్తాలు పంపిణి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో బాలయ్య, భాస్కర్, గంగాబత్తిన శ్రీనివాసులు, కన్నడి శ్రీనివాసులు, కర్పూరం వెంకటాచలపతి, కార్లపొడి చంద్రయ్య, మహేశ్వరయ్య పాల్గొన్నారు...

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 15:**ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భోజనంకు ముందు ప్రతి ఒక్కరు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు.ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న,ఉపాధ్యాయులు పద్మశ్రీ,కాంతేటి ప్రసాద్,పంచాయతీ సిబ్బంది, ఆశా, అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.. కమిషనర్ పులి శ్రీనివాసులు..






**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 15.**గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్టే హైజెనిక్ థీమ్ మేరకు విస్తృతంగా అవగాహన ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నగరంలో వార్డ్ ల వారీగా జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, గృహ పరిశుభ్రత, చెత్త వేరు చేయడం, దోమల నియంత్రణ, నీటి నిల్వల పరిశుభ్రత, కాలనీల పరిసరాల శుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు జరిగాయన్నారు. అన్ని వార్డుల్లో కార్పొరేటర్లు, కాలనీ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహించి, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచడానికి సభలు ఏర్పాటు చేశామన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చెత్తను వేరు చేయడం, ఇంటి, బాత్రూం, కిచెన్ పరిశుభ్రత, దోమల నివారణ చర్యల పై ప్రజలకు సూచనలు అందించారని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రచార ర్యాలీలు నిర్వహించడం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక తరగతులు, చేతులు కడుక్కోవడం పై ప్రదర్శనలు నిర్వహించారన్నారు. పరిశుభ్రత ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యత అని, 'స్టే హైజెనిక్' అలవాట్లు నగర ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, నగరాన్నిపరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమాల్లో నోడల్ అధికారులు, కార్పొరేటర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 25వ వార్డు జాగుపాలెంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన


**భారీ సంఖ్య లో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు**

**మాజీ మంత్రి శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు జాగుపాలెంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 15:** చిలకలూరిపేట : పట్టణంలోని 25వ వార్డులో జాగుపాలెంలో ఐదు లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మున్సిపల్ చైర్మన్ రఫాని, జనసేన పార్టీ సమన్వయకర్త తోటరాజ రమేష్, జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ, వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి, సిపిఐ పార్టీ నాయకురాలు చెరుకుపల్లి నిర్మల,తోట వెంకట సురేష్,టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు బోనం శ్రీను,గాత్రం రవి కుమార్, శానం శేఖరి,రామిశెట్టి తేజ, అయ్యప్ప స్వామి, క్లస్టర్ ఇంచార్జి మస్తాన్, ప్రెసిడెంట్ మిద్దెల పూర్ణ సింగ్, జనసేన పార్టీ వీర మహిళా పునుగుపాటి పరమేశ్వరి, ముత్తంశెట్టి ప్రసాద్,%ంతీ% శ్రీను,చల్లా వెంకయ్య, సుభాని భారీ గా హాజరై నా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు కూటమి నాయకులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమంలో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు

## పుస్తక పఠనం మన జీవితానికి కరదీపిక లాంటిది - గాడేపల్లి దివాకర్ దత్తు



**పెన్ పవర్, నవంబర్ 15, అద్దంకి:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి లో శనివారం రెండవ రోజు శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పుస్తక ప్రదర్శన ,పుస్తక పఠన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల కార్యక్రమానికి అద్దంకి ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. గాడేపల్లి దివాకర్ దత్తు మాట్లాడుతూ పుస్తక పఠనం మన జీవితానికి కరదీపిక లాంటిదని, ఆత్మస్థైర్యాన్నిచ్చే ఏకైక ఆయుధం పుస్తకం అని దత్తు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ ఐక్యవేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలో నేర్చుకోవలసిన మంచి అలవాట్లకు దూరంగా ఉన్నవారు జీవితంలో వారు ఎదుగుదలకు దూరంగా ఉంటారని రమేష్ అన్నారు. పుస్తక పఠనం అనంతరం విద్యార్థిని విద్యార్థుల గ్రంథాలయంలోని బుక్స్ అన్ని ఎంతో మక్కువతో పరిశీలించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, బి రమేష్, శశిధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి సహకరించిన నిందితుడి అమ్మ, అమ్మమ్మ అరెస్టు.. సౌత్ డిఎస్పీ భానోదయ..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 15.**

నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగళాయపాలెం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు, అదే గ్రామములోనీ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న తమ మైనర్(16 సంవత్సరాలు) అమ్మాయి ది.14.10.2025 తేదీ సాయంత్రం స్కూలు అయిపోయిన తర్వాత ఇంటికి రాలేదని, ఎంత వెదికినా ఆమె కనిపించలేదని, వారి అమ్మాయిని వెతికి అప్పగించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ది.15.10.2025 తేదీన పోలీస్ వారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైనర్ బాలిక మిస్సింగ్ కేసు నమోదు చేసి, నల్లపాడు సీఐ వంశీధర్ దర్యాప్తు చేపట్టడం జరిగింది.

ఈ దర్యాప్తులో వెంగళయపాలెం గ్రామంలోని సీసీ కెమెరాలన్నింటిని పరిశీలించగా, ఊరులోనీ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన ఒక సీసీ కెమెరాలో ఆ మైనర్ బాలికను ఇద్దరు వ్యక్తులు ఒక ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని వెళ్లడం గమనించడం జరిగింది.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సమగ్ర దర్యాప్తు చేయగా నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అన్నా రెడ్డిపాలెం గ్రామానికి చెందిన గంగపతి. బన్నీ, %ూ/శీ% వెంకటేశ్వర్లు వయసు 20 సంవత్సరాలు అనే అతను తన స్నేహితుని సహాయంతో సదరు మైనర్ బాలికను బలవంతంగా తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని, వెంగలయపాలెం గ్రామం నుండి నెల్లూరు జిల్లాలోని తన సొంత గ్రామానికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిసింది.

వెంటనే అప్పటికే నమోదు చేసిన మైనర్ బాలిక మిస్సింగ్ కేసును పోక్సో కేసుగా మార్చి ఆ సెక్షన్ల ప్రకారం సౌత్ డిఎస్పీ భానోదయ దర్యాప్తు జరిపి ఈ కేసులో ప్రధాన నిందితుడైన గంగపతి బన్నీని ది.20.10.2025 తేదీన అరెస్ట్ చేయడం జరిగింది.ఈ కేసులో నిందితుడికి అతని స్నేహితుడితో పాటు అతని అమ్మ, అమ్మమ్మలు కూడా సహకరించినట్లు తెలియడంతో ఈరోజు(15.11.2025) నిందితుని అమ్మ, అమ్మమ్మను అరెస్ట్ చేయడం జరిగినది. నిందితుడి స్నేహితుడు పరారీలో ఉండగా అతని కోసం కూడా గాలింపు చేపట్టడం జరుగుతుంది.

కేసు వివరాలను పరిశీలించగా :

ఈ కేసులో బాధితురాలైన మైనర్ బాలిక మరియు నిందితుడైన గంగపతి.బన్నీ ఇద్దరు ఈ సంవత్సరం మే నెలలో తమ బంధువుల వివాహం నిమిత్తం ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం గ్రామానికి వెళ్లారు అక్కడ వీరిద్దరికి పరిచయం ఏర్పడి, నిందితుడైన గంగపతి. బన్నీ బాధితురాలు అయినా మైనర్ బాలిక యొక్క తమ్ముడి దగ్గర నుంచి ఆమె ఫోన్ నెంబరు తీసుకొని తరచుగా ఫోన్ చేస్తూ మైనర్ బాలికను ప్రేమిస్తున్నాను అని, పెళ్లి చేసుకుంటానని చెప్తూ ఉంటాడని, ఈ క్రమంలో ది.14.10.2025 తేదీన సాయంత్రం 05:30 గంటల సమయంలో నిందితుడు నెల్లూరు నుండి వెంగలయపాలెం గ్రామంలోని మైనర్ బాలిక చదువుతున్న స్కూల్ వద్దకు తన స్నేహితుడితో ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమెను బలవంతంగా నెల్లూరు జిల్లాలోని తన స్వంత ఇంటికీ తీసుకు వెళ్లాడని, అక్కడ నిందితుడి అమ్మ అయిన గంగపతి.సుబ్బమ్మ, %ఔ/శీ% వెంకటేశ్వర్లు వయసు 34 సంవత్సరాలు మరియు అతన అమ్మమ్మ/నానమ్మ అయిన గంగపతి. పద్మమ్మ, %ఔ/శీ% సుబ్బయ్య 64 సంవత్సరాలు అనే వారు ఆ రాత్రి అమ్మాయిని వాళ్ళ ఇంట్లోనే అట్టిపెట్టుకొని, మరుసటి రోజు అనగా(15.10.2025) తేదీన ఉదయం సుమారు 09:00 గంటల సమయంలో ఒక పసుపు కొమ్ముతో కూడిన పసుపు తాడును తీసుకువచ్చి నిందితుడికి ఇచ్చి అమ్మాయి మెడలో కట్టాలని చెప్పగా నిందితుడు వారి ప్రోద్బలంతో వారి సమక్షంలో మైనర్ బాలిక మెడలో ఆ పసుపు కొమ్ముతో కూడిన తాడును కట్టగా మైనర్ బాలిక భయంతో నేను మా ఇంటికి వెళ్లి పోతాను అని చెప్పగా ఇప్పుడు మీ ఇద్దరూ భార్యాభర్తలు అయ్యారని, వారిని ఆరోజు(16.10.2025) రాత్రి ఒకే గదిలోకి పంపించగా అప్పుడు నిందితుడు మైనర్ బాలికపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడినాడని, మైనర్ బాలిక తెలపడం జరిగింది. ఆ మరుసటి రోజు (17.10.2025) మైనర్ బాలిక ఏడవడంతో నిందితుడు ఆ బాలికను నెల్లూరు జిల్లాలోని తన ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై తీసుకుని వచ్చి వెంగళాయపాలెం గ్రామంలో విడిచిపెట్టి వెళ్లిపోవడం జరిగినది.

ఇంటికి చేరుకున్నాక జరిగిన విషయాన్ని మైనర్ బాలిక తన తల్లిదండ్రులకు చెప్పగా ఆమె తల్లి యొక్క ఫిర్యాదు మేరకు సౌత్ డిఎస్పి విచారణ జరిపి నిందితుడికి సహకరించిన అతని అమ్మ, అమ్మలను, నిందితుడి స్నేహితుడిని కూడా పోక్సో చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం ఈ కేసులో నిందితులుగా నిర్ధారించి, నిందితుడి అమ్మ, అమ్మమ్మను ఈరోజు (15.11.2025) అరెస్టు చేయడం జరిగినది.నిందితుడి స్నేహితుడు పరారీలో ఉండగా అతని కోసం గాలింపు చేపడుతున్నామని డిఎస్పీ తెలపడం జరిగింది.

పోక్సో చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం పోక్సో కేసులో నేరానికి పాల్పడిన నిందితుడికి ఎటువంటి శిక్ష వర్తిస్తుందో అటువంటి శిక్షే అతనికి సహకరించిన వారికి కూడా వర్తిస్తుందని డిఎస్పీ తెలిపారు.

## బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో వృక్షార్చన కార్యక్రమం







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 15**: బాపట్ల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం వృక్షార్చన కార్యక్రమాన్ని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలను పచ్చగా, శుభ్రంగా మార్చుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎస్ ఎస్ మొహాసిన్ నియాజ్, మాజీ రైల్వే బోర్డు సభ్యులు పాల్గొని "పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి" అని సందేశం ఇచ్చారు.

అదే కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్డీఓ గ్లోరియా, తహసీల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు పిలుపునిచ్చారు.

## గిరిజన పిల్లలు అందరు చదువుకోవాలి

**గిరిజన సంక్షేమ వసతి గృహాల లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి.**

**జాయింట్ కలెక్టర్ భావన**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 15**

వేటపాలెం, నవంబర్ 15 : గిరిజన సమస్యల పై బ్రిటిష్ పాలకుల తో పోరాటాలు చేసిన నాయకుడు బిర్సా ముండను ఆదర్శంగా తీసుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన తెలిపారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారి ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం వేటపాలెం మండలం,గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల నందు గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు "శ్రీ భగవాన్ బిర్సాముండా 150వ జయంతి, (జాన్ జాతీయ గౌరవ దివాస్ ) వేడుకల సందర్భంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండ చిత్ర పటానికి పూలమాలలు వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సమస్యల పై బ్రిటిష్ పాలకుల తో పోరాటాలు చేసిన నాయకుడు బిర్సా ముండని ఆదర్శంగా తీసుకొని గిరిజనలు అభివృద్ధి చెందాలన్నారు.గిరిజనుల కష్టాలను తెలుసు కోవడానికి ప్రచారం మాధ్యమాలు లేని రోజుల్లో కొండ ప్రాంతాలకు వెళ్లి గిరిజన ప్రజలను చైతన్యం చేసి బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటా లు చేయడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు గిరిజన ప్రాంతాల్లో నేను సబ్ కలెక్టర్ గా పనిచేయడం జరిగిందని అప్పుడు గిరిజన ప్రాంతాల్లో పర్యటించి గిరిజన సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. గిరిజనులు ముక్యంగా రెండు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఒకటి చదువు, రెండు ఆరోగ్యం మని తెలిపారు. గిరిజన పిల్లల చదువుల కోసం ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని గిరిజనలు తమ పిల్లలను బడికి పంపించి బాగా చదివించుకోవలన్నారు. చదువుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. గిరిజన ప్రాంతాలు పరిశుభ్రం తో పాటుగా వ్యక్తిగత శు భ్రతను పాటించాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనల సంక్షేమం కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అములు చేస్తుందని వాటి ఉపయోగించుకొని గిరిజనుల ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ సందర్భంగా బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించించారు.అంతకు ముందుగా జాయింట్ కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి బీర్సా ముండా, చిత్రపటనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇక్కడ గిరిజన సంఘాల నాయకులు కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లాలో గిరిజన ప్రాంతాలలో పర్యటించి గిరిజన సమస్యలను తెలుసుకొని వాటిని కూడా పరిష్కరం చేయుటకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి.ప్రకాష్ రావు, మండల తహశీల్దార్, యంపీ డి ఓ,యం ఈ ఓ, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వీరయ్య, గిరిజన సంఘాల నాయకులు దేవరకొండ రాము, కొమరగిరి ప్రసాద్ రావు,భగవాన్, ఆశ్రమ,మరియు గురుకుల పాఠశాల ల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో ప్రతి శనివారం మహా అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం

**శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో**





**పెన్ పవర్ కారంపూడి నవంబర్ 15:-** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాలు పంపిణీ కి ఈవారం దాతలుగా కర్నాటి రవీంద్రబాబు ధర్మపత్ని అనూష, ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, ఒకదాత సహాయంతో, గోగు వెంకటేశ్వర్లు ధర్మపత్ని పార్వతి, కొలిశెట్టి శ్రీనివాసరావు ధర్మపత్ని రోజారమణి, దివ్య అక్షిత, భాను అఖిలేష్ దాతల సహాయంతో నిర్వహించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, సభ్యులు వెచ్చవాసు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మద్దు హైమావతి, గుండా మహేశ్వరి, చింతల శారద, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, యక్కల రమాదేవి, సముద్రాల పద్మ, ఊటుకూరివెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మన్యం వీరుడు గిరిజన నాయకుడు బిర్సా ముండా 150వ జయంతి...



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 15.**జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో నల్లచెరువు మూడు బొమ్మల సెంటర్ వద్ద బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించటం జరిగినది. ఈకార్యక్రమంలో ఎస్టీ మోర్చా నాయకులు కొర్ర శ్రీనివాస్ దారఅంబేద్కర్ ఈదర శ్రీనివాసరెడ్డి కొక్కెర శ్రీనివాస్ మాధవరావు కారంశెట్టి రమేష్ తోట శ్రీనివాస్ బజరంగ్ రామకృష్ణ పద్మనాభరావు వీరమణింద్ర కంచర్ల రాజేష్ గాలేటి బాబు అప్పిశెట్టి రంగారావు కామేపల్లి వెంకటేశ్వర్లు సూర్యనారాయణ రాజు కృష్ణారావు మరియు భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 15:** చిలకలూరిపేట: పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ, స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండో రోజైన శనివారం పుస్తక పఠనం ప్రాముఖ్యత అనే అంశంపై కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు రోటిరియన్ ఉప్పుటూరి ప్రసాద్ అధ్యక్షత వహించగా రోటిరియన్ గల్లా సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనం గురించి వివరించారు. ప్రపంచంలో గొప్ప వ్యక్తులంతా పుస్తకాలు చదవటం ద్వారానే గొప్పవారయ్యారని, ప్రపంచానికి విజ్ఞానాన్ని పంచారని తెలిపారు. బాల్యం నుండి పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా జూనియర్ విద్యార్థులకు కథలు చెప్పి పోటీసీమియర్లకు పుస్తకపఠనం ప్రయోజనం అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. తొలుత అతిథులు పుస్తక ప్రదర్శన తిలకించారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులను స్మరించారు. విద్యార్థులచే పుస్తక పఠన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి బావి రామసుబ్బారావు, డా. పీవీ సుబ్బారావు, ధూళిపాళ వెంకట్రావు, అజయ్ బాబు, బొప్పూడి వెంకటేశ్వర్లు, దార్లబుజ్జిబాబు, గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి డి.వీర్రాజు, సిబ్బంది సరోజినీ, సలోమి, అచ్చమ్మ, సాంబిరెడ్డి, తదితరులున్నారు.

## నేడు నియోజకవర్గం లోని పలు మండలాలలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన



పెన్ పవర్, నవంబర్ 15, అద్దంకి : నేడు అద్దంకి నియోజకవర్గం లోని పలు మండలాల లోని గ్రామాలలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) ఆదివారం పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జె పంగులూరు మండలం లోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో,11:00 గంటలకు రామకూరు గ్రామం లో పర్యాటించనున్నారు. అలాగె మధ్యాహ్నం 12:00 గంట లకు బుసావారిపాలెం వద్ద నున్న ముక్తేశ్వరం మేజర్ పరిశీలన చేస్తారు. అలాగే మధ్యాహ్నం 1 గంటలకు సంతమాగులూరు మండలం లోని పుట్టావారిపాలెం సమీపంలో వున్న అతిథి గృహం నందు బల్లికురవ మండలం లోని వెలమవారిపాలెం, కొత్తూరు,గొర్రెపాడు,కూకట్లపల్లి గ్రామాల తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని మంత్రి కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## రామిరెడ్డిపేటలో గోదావరి ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ న్యూ బ్రాంచ్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 15:** నరసరావుపేట రామిరెడ్డిపేటలో గోదావరి ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌కు చెందిన నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. స్థానిక కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు, ప్రముఖ కర్షకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఈ నూతన బ్రాంచ్ గ్రామీణ ప్రాంతంలోని రైతులకు మరియు చిన్న వ్యాపారులకు ఆర్థిక సేవల్లో ముఖ్య భాగస్వామిగా మారుతుందన్నారు. కోఆపరేటివ్ బ్యాంకింగ్ వ్యవస్థ గ్రామీణాంధ్ర ఆర్థిక ప్రగతికి కీలకం అని అన్నారు. ఈ బ్రాంచ్ ద్వారా స్థానికులకు తక్కువ వడ్డీ రేట్లతో రుణాలు, బీమా సౌకర్యాలు మరియు డిపాజిట్ స్కీమ్‌లు అందుబాటులోకి వస్తాయని అన్నారు. గోదావరి ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అధికారుల ప్రకారం ఈ బ్రాంచ్ రామిరెడ్డిపేట మరియు చుట్టుపక్కల గ్రామాల్లోని సుమారు 5,000 కుటుంబాలకు ఆర్థిక సేవలు అందించనుంది. ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక రైతులకు రుణ సామర్థ్యాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.ద





**ఈరోజు అనగా తేదీ 15.11.2025న బల్లికురవ పెన్ పవర్ నవంబర్ 15:మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా బల్లికురవ మండల కార్యాలయం నుండి ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగినది. మరియు బల్లికురవ %PHS హై స్కూల్ నందు విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత మరియు పరిసరాల శుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగినది. సదర కార్యక్రమమునకు బల్లికురవ మండల స్పెషల్ ఆఫీసర్ గారు, గౌరవ ఎంపీడీవో గారు, ఎమ్మార్వో గారు, డిప్యూటీ ఎంపీడీవో గారు, వెలుగు ఏపిఎం గారు మరియు వెలుగు VOA T SHG గ్రూప్ మెంబర్స్ పాల్గొనడం జరిగినది.**

# బీసీల రాజ్యాధికారణకై మేమెంతో మాకు అంత నినాదంతో యునైటెడ్ బిసి ఫ్రంట్ ఏర్పాటు.



**పెన్ పవర్,గుంటూరు : నవంబర్, 15.** రాష్ట్రంలో ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత లేని ప్రతి కులానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించడం మరియు బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వేదిక ఆధ్వర్యంలో సభలు సమావేశాలు నిర్వహించి, బీసీకులాల ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ స్థితిగాతులను తెలుసుకొని బీసీల హక్కుల కోసం మరియు రాజకీయ ప్రాధాన్యత కోసం బీసీ వేదికను "యునైటెడ్ బీసీ ఫ్రంట్" గా ఏర్పడటం జరిగింది అని యునైటెడ్ బిసి ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు పావులూరు హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశానికి బీసీ ఐక్యవేదిక నాయకులు ఇంటూరి బాబ్జి నంద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇంటూరి బాబ్జి నంద మాట్లాడుతూ బీసీలలో ఇప్పటివరకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేని కులాలను అసెంబ్లీ మరియు పార్లమెంట్ లోకి తీసుకొని పోవటానికి ప్రతి బీసీని చైతన్యం చేస్తామని తెలియజేశారు. ముఖ్యంగా ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత నోచుకోని అనేక బీసీ కులాలకు రాజ్యాధికారం అందించడమే లక్ష్యంగా చట్టసభలో వారి సమస్యల పరిష్కారం మరియు హక్కుల సాధనకై పనిచేసేందుకు కలిసికట్టుగా ముందుకు సాగుతామని తెలిపారు. బీసీ వేదిక నాయకులు అందరూ కలిసి యునైటెడ్ బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులుగా నాగిడి సాంబశివరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా గొల్లపల్లి లలిత్ ప్రజాపతి, ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా యునైటెడ్ బిసి ఫ్రంట్ అధ్యక్షులు పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు మూడు బీసీ కులాలకే రాజకీయ ప్రాధాన్యత ఉందని, ప్రతి బీసీ కులానికి రాజకీయ ప్రాధాన్యత కోసం యునైటెడ్ బీసీ ఫ్రంట్ కృషి చేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెలల్లో 10 లక్షల సభ్యత్వాలు నమోదు చేసుకొని రాష్ట్ర రాజధానిలో లక్ష మందితో బీసీ గర్జన ఏర్పాటు చేస్తామని అన్నారు. ముఖ్యంగా బీసీలకు రాజ్యాధికారం అందించడమే యునైటెడ్ బీసీ ఫ్రంట్ లక్ష్యమని ముఖ్యంగా బీసీల ప్రధాన సమస్యలైన జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించడం, బీసీలకు బీసీ రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయడం, ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత నోచుకోని కులాలకు రాజ్య రాజకీయ ప్రాధాన్యత కల్పించి వారికి రాజ్యాధికారం అందించడం, మేమెంతో మాకు అంత అనే నినాదంతో బీసీలకు రాజ్యాధికారం అందించడమే అంతిమ లక్ష్యంగా అన్ని బిసి కులాలను కలుపుకొని ఐక్యతతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం యునైటెడ్ బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు నాగిడి సాంబశివరావు మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు మూడు బీసీ కులాలకే రాజకీయ ప్రాధాన్యత ఉందని, ప్రతి బీసీ కులానికి రాజకీయ ప్రాధాన్యత కోసం యునైటెడ్ బీసీ ఫ్రంట్ కృషి చేస్తుందని, రాష్ట్రంలోని పార్టీలు బీసీలకు అన్ని విధాల అన్యాయం చేస్తున్నాయని, ప్రతి పార్టీ ఎన్నికలకు ముందు బీసీ కులాలకు వరాలు ఇవ్వటం ఎన్నికల్లో గెలిచిన తరువాత మరిచిపోవటం పరిపాటి అయ్యిందని ఇకనుండి ఓట్లు మావి సీట్లు కూడా మావే అనే నినాదంతో యునైటెడ్ బీసీ ఫ్రంట్ పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లలిత్ ప్రజాపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోనే బీసీల రిజర్వేషన్స్ సరిగా జరగలేదని దళితులకు జనాభా ప్రాతిపదికిన విద్యా, ఉద్యోగాలు మరియు రాజకీయాలలో రిజర్వేషన్స్ కల్పిస్తే బీసీలకు మాత్రమే క్రిమిలేయర్ పెట్టటం మరియు రాజకీయ రిజర్వేషన్స్ కల్పించకపోవటం వలననే బీసీలకు కల్పించిన రిజర్వేషన్స్ ఉపయోగపడటం లేదని బీసీలకు రాజ్యాధికారం దక్కితేనే వారి హక్కులు సాధించుకోగలుగుతారని అన్నారు. దేశావ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా చేపట్టాలని బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగాలు మరియు రాజకీయ రిజర్వేషన్స్ కల్పించి భారత రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో పెడితేనే బీసీల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రామకృష్ణ, మణికంఠ రాంప్రసాద్, వివిధ బీసీకుల సంఘాల నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజధాని జిల్లాలోనూ అమలు గాని ఎస్సీ ఎస్టీ యాక్ట్. దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 15.** రాష్ట్ర రాజధాని ఉన్న గుంటూరు జిల్లాలోనూ ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు కావడం లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గుంటూరు నగరంలోని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలుపై జరిగిన సమీక్ష సమావేశంలో పలు కేసుల్ని సమీక్షించారు. సమావేశానికి హాజరైన బాధితులతో నాగేంద్ర మాట్లాడారు, న్యాయపరమైన సలహాలు ఇచ్చారు. అనంతరం నాగేంద్రరావు మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిన దగ్గర నుంచి, కోర్టుల్లో జడ్జిమెంట్ వచ్చేవరకు ప్రతి దశలోనూ జాప్యం జరుగుతుందన్నారు. చుండూరు మారణకాండ నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి పురుడు పోసిన గుంటూరు జిల్లాలో, ఎస్సీ ఎస్టీ అమలు కాకపోవటం దారుణం అన్నారు. ఎస్సీ ఎస్టీ బాధితులు పెట్టే కేసులు ఫాల్సు గా రిఫర్ చేసినా కూడా, ఎఫ్ఐఆర్ లో పేర్కొన్న బాధితులందరికీ ఎఫ్ఐఆర్ స్టేజి రిలీఫ్ ఇవ్వటం లేదన్నారు. ఫాల్స్ గా రిఫర్ చేసిన కేసుల రిఫర్ చార్జిషీట్లను కోర్టులో దాఖలు చేయకుండానే, బాధితులకు ఎండార్స్మెంట్ ఇస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ కోర్టుల్లో విచారణ జరిగే కేసుల్లో ఎస్సీ ఎస్టీ ఆక్ట్ కేసుల సంఖ్య కంటే, ఇతర కేసుల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గుంటూరు జిల్లాలో 4 వేలకు పైగా కేసుల్లో పెండింగ్లో ఉన్నాయని, 6 వందల కేసుల్లో ఛార్జ్ షీటు దాఖలు చేయలేదన్నారు. గుంటూరు జిల్లాలో పెండింగ్ కేసుల క్లియరెన్స్ కు కనీసం ఐదుగురు ఎస్సీ ఎస్టీ డిఎస్పీలను ప్రభుత్వం నియమించాలన్నారు. సంచలనం సృష్టించిన కేసుల్లోనే ఎస్సీ ఎస్టీలకు తక్షణ రిలీఫ్ అందుతుందని, ప్రచారం లేని కేసులకు ప్రాధాన్యం ఇవ్వటం లేదన్నారు. మూడు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని నియమించలేదన్నారు. కనీసం అధికారులైన ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలను అధికారికంగా సమీక్షించలేదన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం రాజధాని జిల్లాలో అంటరాని చట్టంగా మారిపోయిందని, చట్టం అమలు కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియాతో సమస్యలు చర్చిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో పోలీసు నుండి ప్రభుత్వం నుండి స్పందన లేనివారు దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో సంప్రదించాలన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు సునీల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో, సీనియర్ న్యాయవాది కె. రాజేష్, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్ కుమార్, ఐలా మాణిక్యాల రావు, రావినూతల కమల కుమారి, పొందుగల ప్రకాష్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. చంద్ర నాయక్, దళిత నాయకులు కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి జన్ జాతీయ గౌరవ దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 15:** నరసరావుపేట మండలం పెద్ద తురకపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి జన్ జాతీయ గౌరవ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రెసిడెన్షియల్ స్కూలు పరిశీలించారు. పిల్లలకి చేతులు కడుక్కోవడం, శుభ్రంగా ఎలా ఉండాలో నేర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 1875 జూన్ 15న ఝార?ండ్‌లోని ఉలిహతు గ్రామంలో జన్మించారు. బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా ఉల్‌గులాన్ (మహా తిరుగుబాటు) నడిపించి, గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు. కేవలం 25 ఏళ్ల వయసులోనే 1900 జూన్ 9న రాంచీ జైలులో అమరుడయ్యారు. ఆయన అబువా రాజ్ ఏటె జోహార్ (అడవుల రాజ్యాన్ని తిరిగి ఇవ్వండి) అనే నినాదంతో భూమి, అడవులు, గిరిజనుల ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అర్పించారు. ఈ రోజు మనం ఆయన 150వ జయంతిని జ్ఞాపకం చేసుకుంటూ, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. అదే రోజు స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పెద్ద తురకపాలెం గ్రామంలోని గిరిజన బాలికల పాఠశాలలో వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తో కలిసి విద్యార్థినులతో చేతులు కడిగి, పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా గ్రామాల్లో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తాం అని డాక్టర్ అరవింద బాబు అన్నారు.

## అనారోగ్య బాధితుల్ని కూటమిప్రభుత్వం మానవతా ధృక్పథంతో ఆదుకుంటోంది : ప్రత్తిపాటి

### లబ్ధిదారుల యోగక్షేమాలు విచారించి మరీ వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించమని ముఖ్యమంత్రి చెప్పడం ప్రజలపై ఆయనకున్న ప్రేమాభిమానాలకు నిదర్శనం

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 15:** చిలకలూరిపేట : అనారోగ్య సమస్యలు, ఆపదలతో బాధపడే ప్రజల్ని కూటమి ప్రభుత్వం మానవథా ధృక్పథంతో ఆదుకుంటోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నాదెండ్ల, యడ్లపాడు మండలాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి కూటమి నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) నగదు చెక్కుల్ని అందచేశారు. 24 మంది లబ్ధిదారులకు రూ.12.70 లక్షల విలువైన చెక్కుల్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని స్వయంగా ఎమ్మెల్యేలు,మంత్రులు ప్రజలకు అందించి, వారి యోగక్షేమాలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం ప్రజలపై ఆయనకున్న ప్రేమాభిమానాలకు నిదర్శనమన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ప్రజలకు మెరుగైన వైద్యం.. అన్నిసమయాల్లో ఉచితంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత పాలకులు నెట్ వర్క్ ఆసుపత్రులకు బకాయిపెట్టిన ఆరోగ్య శ్రీ బకాయిల్ని చంద్రబాబు చెల్లించారని, ప్రజలకు అందించే వైద్యసేవల్లో లోపాలు, పొరపాట్లు లేకుండా చూడాలని ఆసుపత్రుల యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేసే ఆసుపత్రులు, సంస్థలపై కూటమి ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**మున్సిపల్ ఆఫీస్ నుండి పల్నాడు రోడ్డులోని అన్న క్యాంటీన్ వరకు పాదయాత్ర**

**ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 15:** స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే హైజిన్ అవగాహన ర్యాలీ శనివారం నాడు నరసరావుపేట పట్టణంలో ప్రతిష్టాత్మకంగా జరిగింది. నరసరావుపేట మున్సిపల్ ఆఫీస్ నుండి పల్నాడు రోడ్డులోని అన్న క్యాంటీన్ వరకు పాదయాత్ర రూపంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్సనల్ %ు% కమ్యూనిటీ హైజిన్ పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నినాదాలు, సందేశాలను అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి ప్రజలకు పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. అనంతరం పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, పల్నాడు జిల్లా అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ు

## పర్యాటక శాఖ అభివృద్ధికి ప్రణాళికలు
## పల్నాడు జిల్లాజిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 15:** పల్నాడు జిల్లా పర్యాటక అభివృద్ధి చైర్మన్ అయినటువంటి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంఛలో ఆ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ పలు పర్యాటక ప్రాజెక్టుల స్థితిగతుల మీద భవిష్యత్తులో పర్యాటకశాఖ కు సంబంధించి ఏ విధమైనటువంటి మౌలిక సదుపాయాలు, వసతులు ఏర్పాటు చేయాలో అనే అనేక అంశాల మీద దృష్టి సారించి ఒక్కొక్క అంశం మీద క్షుణ్ణంగా అధికారుల నుంచి వివరణ తీసుకోవటం జరిగింది. ప్రస్తుతం పర్యాటకశాఖ చేపట్టిన అభివృద్ధి పనులైనటువంటి స్వదేశీ దర్శన్ లో భాగంగా నాగార్జునసాగర్ దగ్గర వరల్డ్ క్లాస్ బుద్ధిష్ట్ హెరిటేజ్ సెంటర్ ఏర్పాటు, అమరావతి లో ఉన్న 125 అడుగుల బుద్ధుని బొమ్మ ఆధునీకరణ పనుల గురించి, గుత్తికొండ బిలం కు నిర్మిస్తున్న రోడ్డు యొక్క ప్రస్తుత స్థితి, ఎత్తిపోతల వాటర్ ఫాల్స్ దగ్గర ఏర్పాటు చేస్తున్న జిప్ సైకిల్, జిప్ లైన్ పనులు గురించి వివరణ తీసుకోవడం జరిగింది. అదేవిధంగా పర్యాటక శాఖ అభివృద్ధికి కావలసిన స్థల సేకరణకు సంబంధించి నాగార్జునసాగర్ దగ్గర టెంట్ సిటీ కోసం మరియు బుద్దిస్ట్ అకాడమీ నిర్మించడం గురించి, కొండవీడు ఘాట్ రోడ్ ప్రారంభం దగ్గర పర్యాటక వసతి భవనం నిర్మాణం నిమిత్తం కావలసిన భూమి గురించి రెవెన్యూ అధికారుల దగ్గర సమాచారం సేకరించడం జరిగింది. అమరావతి పట్టణంలోని లోని నూనెగుండం చెరువు మరియు కాలచక్ర మ్యూజియం అభివృద్ధికి సమీకరించాల్సిన నిధులు, వాటిని త్వరితగతిన ఆధునికరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోటప్పకొండను అభివృద్ధి చేయడం కోసం డీపిఆర్ ను త్వరితగతిన పూర్తి చేయాలని ఈవోని కోరటం జరిగింది. ఆ డీపిఆర్ ని అనుసరించి పర్యాటక శాఖ ద్వారా సాస్కి స్కీం నిధులు కోటప్పకొండ అభివృద్ధి కోసం తెచ్చే విధంగా, దైద బిలం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి కోసం అధికారులు అందరం పనిచేద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ యొక్క సమీక్షా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ విజయవాడ డివిజనల్ మేనేజర్ చైతన్య, పర్యాటక శాఖ జిల్లా అధికారి నాయుడమ్మ , ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డి ఈ శ్రీనివాసరావు, కోటప్పకొండ ఈవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## కీలక మలుపులు తిరుగుతున్న పరకామణికేసు

**తిరుమల, నవంబర్ 15, పెన్ పవర్:** :తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక ఫిర్యాదుదారు సతీష్ కుమార్ అనుమానాస్పదంగా చనిపోయారు. ఆయన మాజీ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఏవీఎస్ఓ). ఈ ఘటన నవంబర్ 13, 2025న జరిగింది. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి గ్రామం వద్ద రైల్వే ట్రాక్ మీద ఆయన మృతదేహం దొరికింది. సతీష్ కుమార్ వయసు 45 సంవత్సరాలు. తిరుపతి సమీపంలో నివసించేవారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉదయం 7 గంటల సమయంలో స్థానికులు మృతదేహాన్ని చూశారు. రైలు ఢీకొని చనిపోయినట్లు కనిపించినా, శరీరంపై గాయాలు అసహజంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. తాడిపత్రి పోలీసులు అనుమానాస్పద మరణం కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్మార్టంకు తరలించారు. ఫోరెన్సిక్ బృందం పరిశీలిస్తోంది. కుటుంబ సభ్యులు ఆత్మహత్య కాదని, హత్యే అని చెబుతున్నారు. పరకామణి చోరీ కేసు 2023 ఏప్రిల్‌లో మొదలైంది. భక్తులు సమర్పించిన బంగారు, నగలు, విదేశీడాలర్లను రవికుమార్ అనే పెద్దజీయర్ మఠం ఉద్యోగి దొంగిలిస్తూండగా పట్టుకున్నారు. ఆయనపై సతీష్ కుమార్ మొదటి ఫిర్యాదు చేశారు. పెద్ద జీయర్ మఠం గుమస్తా రవి కుమార్ 920 అమెరికన్ డాలర్లు దొంగిలిస్తూ దొరికిపోయారని కేసు నమోదు చేశారు. అయితే ఆ తర్వాత ఆయన రవికుమార్ తో లోక్ అదాలత్ లో రాజీ చేసుకున్నారు. దొంగతో రాజీ చేసుకోవడం ఏమిటన్న విమర్శలు వచ్చాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 2025 అక్టోబర్‌లో హైకోర్టు ఆదేశంతో సీఐడీ దర్యాప్తు మొదలైంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో బృందం విచారణ ప్రారంభించారు. రవికుమార్ ఆస్తులను కొన్ని టీటీడీ పేరన రిజిస్టర్ చేసి..మిగతా పెద్ద మొత్తంలో ఆస్తులను ఇతర వైసీపీ నేతలు, అప్పటి టీటీడీ అధికారులు స్వాహా చేశారని ఆరోపణలు ఉన్నాయి. సతీష్ కుమార్‌ను నవంబర్ 6న తిరుపతి పద్మావతి అతిథి గృహంలో విచారించారు. మరోసారి హాజరు కావాలని నోటీసు ఇచ్చారు. ఆ తర్వాతే ఆయన చనిపోయారు. దీంతో హత్య అనుమానం పెరిగింది. సతీష్ మొబైల్, వాహనం ఇతర విషయాలను సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నారు.సతీష్ కుమార్ ను ఎవరైనా హత్య చేశారా.. పరకామణి కేసులో ఆయన ఎవరి ఒత్తిడితో రాజీ చేసుకున్నారు.. రవికుమార్ ఆస్తులను ఎవరెవరు రాయించుకున్నారన్నది ఆయనకు తెలిసే అవకాశం ఉంది. ఒత్తిడి చేసిన పెద్దలే.. అసలు నిందితులు అవుతారు. ఆ విషయాలన్నీ సతీష్ కుమార్ బయట పెడితే.. కేసు చిక్కుముడి వీడిపోతుంది. ఇలాంటి సమయంలో ఆయన అనుమానాస్పదంగా మృతి చెందడం సంచలనంగా మారింది

# స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన : మాజీమంత్రి ప్రత్తిపాటి.

- **హత్యలతో చేసిన పాపాలు కప్పిపుచ్చాలనే నేరస్తులు చంద్రబాబు దృష్టి నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరు : ప్రత్తిపాటి**
- **పరకామణి సొమ్ము కాజేసిన దొంగలే టీటీడీ మాజీ ఉద్యోగి సతీష్ హత్యకు కారకులు**
- **పరిటాల రవీంద్ర.. వై.ఎస్.వివేకా హత్యఘటనలు..సాక్షుల మరణాలే. వారి దురాగతాలకు నిదర్శనాలు**
- **విశాఖ భాగస్వామ్య సదస్సు విజయవంతం.. పెట్టుబడుల రాక.. ఒప్పందాలు..ఉద్యోగాల కల్పనపై ప్రజల్లో చర్చ జరగకూడదన్న దుర్థకూడా సతీష్ హత్యకు కారణం**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 15:**
చిలకలూరిపేట: పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం నిమిత్తం ప్రజలు మొక్కలు నాటాలని, వాటిని తమ సొంతపిల్లల్ని పోషించినట్టుగా పెంచి పెద్దవాటిని చేసి భావితరాలకు కాలుష్యరహిత రాష్ట్రాన్ని కానుకగా అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్రలో పాల్గొన్న ఆయన పట్టణంలోని 22వ వార్డు గాంధీనగర్లోని చైతన్య స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం పచ్చదన పరిరక్షణపై వారితో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**హత్యలు.. హత్యా రాజకీయాల్లో వైసీపీది అందెవేసిన చెయ్యి..**

విశాఖ భాగస్వామ్య సదస్సు ఖ్యాతి రాష్ట్రానికి, చంద్రబాబుకు, దక్కకూడదు.. ప్రజల్లో పెట్టుబడులపై చర్చ జరగకూడదన్న దుర్థతోనే హత్యానేరాల్లో ఆరితేరిన అవినీతిపరులు టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీష్ ను చంపేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. హత్యలు.. హత్యా రాజకీయాల చరిత్ర ఎప్పటికప్పుడు కొత్తగా తిరగరాయడంలో వైసీపీది అందెవేసిన చెయ్యిఅని, గతంలో జరిగిన పరిటాల రవీంద్ర హత్య. వై.ఎస్.వివేకానందరెడ్డి హత్యలు.. ఆయా ఘటనల్లో సాక్షుల మరణాలే అందుకు నిదర్శనమన్నారు. వారెన్ని కుట్రలు, హత్యలు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి నుంచి తప్పించుకోలేరని, చేసిన తప్పులు వారిని వెంటాడుతూనే ఉంటాయన్నారు.. కూటమిప్రభుత్వంలో దోషులు ఎప్పటికీ తప్పించుకోలేరని, సతీష్ ను చంపినవారు చట్టప్రకారం శిక్షింపబడతారని, చంద్రబాబు దృష్టి నుంచి తప్పించుకోలేరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా రప్పిస్తున్న చంద్రబాబు నాయకత్వ పటిమను చూసి వైసీపీనేతలు ఓర్వలేకపోతున్నారని, ఆ క్రమంలోనే అలజడులు, అశాంతి సృష్టించే కుట్రలకు పాల్పడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి తెలిపారు.దేశంలో పెట్టుబడి పెట్టాలనుకునే ప్రపంచ పారిశ్రామికవేత్తలకు ఏపీ గుర్తొచ్చేలా బ్రాండ్ ఏపీని చంద్రబాబు, లోకేశ్ లు ప్రమోట్ చేశారు..రాష్ట్రంలోని వనరులు, అవకాశాల్ని పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల దిగ్గజాలకు వివరిస్తూ విశాఖ భాగస్వామ్య సదస్సు సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు పెట్టుబడులు, ఒప్పందాల సాధనలో తలమునకలయ్యారని ప్రత్తిపాటి చెప్పారు. దేశంలో ఎక్కడ పెట్టుబడి పెట్టాలన్నా తొలుత ఏపీ గుర్తువచ్చేలా జాతీయస్థాయిలో బ్రాండ్ ఏపీని ప్రమోట్ చేశారన్నారు. వారి కష్టం, తెలివితో అప్పుల పాలైన రాష్ట్రం ఆదాయవనరులకు కేంద్రంగా నిలుస్తుందన్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పారిశ్రామికాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడంతో పాటు, స్వచ్ఛత %-% శుభ్రతకు, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతి కుటుంబం తమ ఇంటి ఎదుట, లేదా వారికుండే ఖాళీ ప్రదేశాల్లో ఒక్క మొక్కైనా పెంచాలని ఆయన సూచించారు..
కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, పట్టణ సిఐ రమేష్, పాఠశాల డైరెక్టర్ గిరి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులున్నారు.

# సత్తా చాటిన విశాఖ పోర్టు

**విశాఖపట్టణం, నవంబర్ 15, పెన్ పవర్:**
విశాఖ పోర్టు సత్తా చాటింది. స్వచ్ఛత కార్యక్రమాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. 2024 ఏడాదికి గానూ.. ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. విశాఖ పోర్టు అథారిటీ.. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, మొక్కలు నాటడం, సఫాయి మిత్రసురక్ష వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని పోర్టు చైర్మన్ ఎం అంగముత్తు తెలిపారు. గతేడాది మూడో స్థానంలో నిలిచిన విశాఖ పోర్టు.. ఈసారి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.విశాఖపట్నం పోర్టు సత్తా చాటింది. స్వచ్ఛ కార్యక్రమాల్లో విశాఖ పోర్టు అథారిటీ .. దేశంలోని పరిశ్రమల విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా ఉన్న మేజర్ పోర్టులతో పోటీపడీ మరీ తొలి స్థానంలో నిలిచింది. ముంబయిలో జరిగిన కార్యక్రమంలో ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్.. విశాఖ పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తుకు స్వచ్ఛత అవార్డు ప్రదానం చేశారు. కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన స్వచ్ఛత పఖ్వాడ అవార్డ్స్ కార్యక్రమంలో.. 2024 ఏడాదికి గానూ విశాఖ పోర్టుకు ఈ అవార్డు లభించింది.అవార్డు తీసుకున్న సందర్భందా ఎం అంగముత్తు మాట్లాడారు. పోర్టులో పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కేంద్రం సూచించిన విధంగా మొక్కలు నాటించి, సఫాయి మిత్రసురక్ష వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. కాగా స్వచ్ఛత పఖ్వాడ అవార్డ్స్ 2023 ఎడిషన్‌లో.. విశాఖ పోర్టు జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. ఈసారి ప్రధాన ఓడరేవులతో పోటీ పడి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. స్వచ్ఛత మిషన్ పట్ల వీపీఏ నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనం అని చెప్పారు. దాని వల్లే వీపీఏ.. 2024లో అగ్రస్థానానికి చేరుకుందన్నారు.ఈ స్వచ్ఛత అవార్డు.. పర్యావరణ సంరక్షణ, స్థిరమైన ఓడరేవు కార్యకలాపాల్లో..




విశాఖ పోర్టు నాయకత్వాన్ని బలోపేతం చేసిందని అంగముత్తు పేర్కొన్నారు. ఉద్యోగులు, వ్యాపార భాగస్వాములు, పీపీపీ నిర్వాహకులు, కార్మిక సంఘాల నాయకుల సహాయ, సహకారాలతో ఇలాంటి లక్ష్యాలు సాధిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్, చీఫ్ ఇంజినీర్ ఎస్ఎస్ఆర్సీ మూర్తి, సీఎంఈ రాంప్రసాద్, సీఎంఓ డాక్టర్ ఎస్ ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.మరోవైపు, గతేడాది విశాఖపట్నం పోర్టు సరికొత్త రికార్డు సృష్టించింది. సరుకు రవాణాకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరంలో.. 249 రోజులకు గానూ 55 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసినట్లు ఎం అంగముత్తు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తంలో 81.09 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు విశాఖ పోర్టు ద్వారా రవాణా చేశామన్నారు. విశాఖపట్నం పోర్టు చరిత్రలో ఇదే ఇప్పటి వరకూ అత్యధికమని వెల్లడించరారు. అయితే ఈ క్రమంలోనే 2024-25 ఆర్థిక సంవత్సరంలో 90 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేయాలని విశాఖపట్నం పోర్టు లక్ష్యంగా పెట్టుకుంది. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే సరికి 82.62 టన్నుల సరుకు రవాణా చేసింది. గతేడాది కంటే ఇది 6 శాతం ఎక్కువ.

# సీఐఐ సదస్సులో కనిపించని మిత్రపక్షాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖలో పెట్టుబడుల సదస్సు ప్రారంభం అయింది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేసింది. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ వేదికగా ఈ సదస్సు రెండు రోజులపాటు కొనసాగుతోంది. ప్రపంచం నలుమూలల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. గత కొంతకాలంగా ఏపీ ప్రభుత్వం ఈ సదస్సుకు సన్నాహాలు ప్రారంభించింది. సీఎంతో పాటు మంత్రులు స్వయంగా వెళ్లి ఆహ్వానాలు అందించారు. దాదాపు పది లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రావడం లేదా? అనే వార్త హల్చల్ చేస్తోంది. పౌర సంబంధాల శాఖ విడుదల చేసిన అతిథుల జాబితాలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరు లేకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతుంది. అసలు పవన్ వస్తారా? రారా? అనేది స్పష్టత లేకుండా పోయింది. గత కొద్ది రోజులుగా అటవీ శాఖ భూముల పరిశీలనతో పాటు ఎర్రచందనం నిల్వలను పరిశీలించారు పవన్ కళ్యాణ్. ఏకంగా వైసీపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆక్రమించిన భూముల వీడియోలను తీసి మంత్రివర్గ సహచరులకు చూపించారు. గత రెండు రోజులుగా రాజకీయంగా సైతం హాట్ టాపిక్ అవుతున్నారు.అయితే కూటమి ప్రభుత్వ విధానాలు చూస్తుంటే ఒక అంశం స్పష్టంగా కనిపిస్తుంది. సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని సాఫీగా నడుపుతున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయంగా డ్యామేజ్ జరిగినప్పుడు బయటకు వస్తున్నారు. అటు లోకేష్ తెలుగుదేశం పార్టీ బాధ్యతలను తన శాఖ ప్రగతి, ఏపీకి పెట్టుబడులు, విదేశీ వ్యవహారాలను చూస్తున్నారు. ఈ ముగ్గురు నేతలు ఇలా కీలక బాధ్యతల్లో సర్దుబాటు అయ్యారు. పవన్ కళ్యాణ్ కదలికలు చూస్తే ఆయన గ్రామీణ ప్రాంత అభివృద్ధి, పర్యటనలు చేస్తున్నారు. అయితే విదేశాల నుంచి పరిశ్రమలతో పాటు పెట్టుబడులు తెచ్చే బాధ్యతను లోకేష్ తీసుకున్నారు. అయితే ఈ విషయంలో చక్కటి సమన్వయం కనిపిస్తోంది. విభిన్న ప్రకటనలు, నిర్ణయాలు ప్రకటించక పోవడాన్ని మనం గుర్తించాలి. ముఖ్యంగా ఇది అనుకునే చేస్తున్నదే.విశాఖ పెట్టుబడుల సదస్సుకు సంబంధించి ప్రభుత్వం పౌర సంబంధాల శాఖ ద్వారా భారీగా ప్రకటనలు ఇచ్చింది. అయితే
ఈ యాడ్లలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు ఉన్నాయి. సీఎం చంద్రబాబు ఈ ప్రకటన ఇస్తున్నట్టు అందులో ఉంది. మరి ప్రకటనల్లోనే పవన్ కళ్యాణ్ కు అంత ప్రాధాన్యం ఉంటే.. కచ్చితంగా ఆయన సదస్సుకు హాజరవుతారని అంతా భావించారు. కానీ అతిథుల జాబితాలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, నాదేండ్ల మనోహర్, టీజీ భరత్ తో పాటు సిఐఐ కోఆర్డినేటర్ల పేర్లు మాత్రమే ఉన్నాయి. దీంతో పవన్ కళ్యాణ్ ఈ సదస్సుకు హాజరయ్యే అవకాశం లేదా అనే చర్చ నడుస్తోంది. వైసీపీ అనుకూల మీడియా అయితే దీనిని హైలెట్ చేస్తోంది. క్రమేపి పవన్ కళ్యాణ్ ని సైడ్ చేస్తున్నట్లు చెప్పుకొస్తోంది.

# పంజాబ్ కింగ్స్ రిలీజ్ చేసిన ఆటగాళ్ల లిస్ట్ ఇదే.. ముగ్గురు ఆస్ట్రేలియా ఆటగాళ్లకు గుడ్ బై



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు పంజాబ్ కింగ్స్ ఆస్ట్రేలియా ఆటగాళ్లను టార్గెట్ చేసింది. ఏకంగా ముగ్గురు ఆసీస్ ఆటగాళ్లను ఆ ఫ్రాంచైజీ వదిలేసుకుంది. స్టార్ ప్లేయర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ తో పాటు ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్ లను రిలీజ్ చేసింది. మ్యాక్స్ వెల్, హార్డీని వదిలేసినా గత సీజన్ లో అద్భుతంగా రాణించిన ఇంగ్లిస్ ను రిలీజ్ చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో పంజాబ్ మ్యాక్స్ వెల్ నమ్మి రూ. 4.2 కోట్లకు తీసుకుంటే తొలి మ్యాచ్ లోనే డకౌటయ్యాడు. గత సీజన్ లో ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండా పూర్తిగా నిరాశపరిచాడు.

స్టార్ ఆటగాడిగా ప్రతి మ్యాచ్ లో ప్లేయింగ్ 11 లో చోటు కల్పించినా తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున 2024 ఐపీఎల్ సీజన్ లో ఒక్క ఇన్నింగ్స్ కూడా ఆడకపోగా.. 2025 లో అదే చెత్త ఫామ్ కొనసాగించాడు. దీంతో 2025 ఐపీఎల్ సీజన్ లో అతన్ని రిలీజ్ చేయక తప్పలేదు. ఆరోన్ హార్డీ విషయానికి వస్తే.. ఈ ఆసీస్ ఆల్ రౌండర్ కు ఒక్క మ్యాచ్ లో కూడా అవకాశం రాలేదు. దీంతో అతని అవసరం లేదని భావించిన జట్టు రిలీజ్ చేసింది. ఇంగ్లిస్ బాగా ఆడినప్పటికీ ఎందుకు రిలీజ్ చేసిందో తెలియాల్సి ఉంది. ఐపీఎల్ మెగా ఆక్షన్ లో పంజాబ్ ఈ ఆసీస్ వికెట్ కీపర్ ను

రూ. 2.60 కోట్ల ధరకు దక్కించుకుంది. ఇండియన్ ఫాస్ట్ బౌలర్ కుల్దీప్ సేన్ కు పంజాబ్ గుడ్ బై చెప్పింది. స్పిన్నర్ ప్రవీణ్ దూబేను కూడా రిలీజ్ చేసింది. ఐపీఎల్ 2025 సీజన్ లో పంజాబ్ కింగ్స్ అద్భుతంగా ఆడి రన్నరప్ గా నిలిచింది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలోని పంజాబ్ తిరుగులేని ఆట ఆడినా తుది పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఓడింది.

**రిటైన్ చేసిన ఆటగాళ్లు:**
శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), నేహాల్ వధేరా, ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, శశాంక్ సింగ్, పైలా అవినాష్, హర్నూర్ పన్ను, ముషీర్ ఖాన్, విష్ణు వినోద్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్జాయ్, సూర్యంష్ షెడ్జ్, మిచెల్ సింగ్, విజయ్, మిచెల్ సింగ్, విజయ్, విజయ్‌కుమార్, బార్ట్లెట్, లాకీ ఫెర్గూసన్, యుజ్వేంద్ర చాహల్, హర్‌ప్రీత్ బ్రార్

**రిలీజ్ చేసిన ఆటగాళ్లు:**
గ్లెన్ మాక్స్‌వెల్, జోష్ ఇంగ్లిస్, ఆరోన్ హార్డీ, కుల్దీప్ సేన్, ప్రవీణ్ దూబే

# 11 ఏళ్ళ అనుబంధానికి చెక్.. రూ.18 కోట్ల స్టార్ ఆల్ రౌండర్‌ను రిలీజ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ తమ జట్టులోని జట్టు స్టార్ ఆల్ రౌండర్ కు బిగ్ షాక్ ఇచ్చింది. దశాబ్ద కాలంగా కేకేఆర్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన రస్సెల్ కు ఈ సారి ఆ జట్టు ఫ్రాంఛైజీలు రిటైన్ చేసుకోవడానికి ఆసక్తి చూపించలేదు. ఈ విండీస్ ఆల్ రౌండర్ ను ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు రిలీజ్ చేసి ఊహించని షాక్ ఇచ్చింది. అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన రస్సెల్.. గత సీజన్ లో ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో కేకేఆర్ రస్సెల్ ను వదులుకునేందుకు సిద్ధమైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆండ్రీ రస్సెల్ 109 మ్యాచ్‌లు ఆడి 2593 పరుగులు చేశాడు. కేకేఆర్ తరపున బౌలింగ్ లోనూ రాణించి 122 వికెట్లు పడగొట్టాడు. రస్సెల్ జట్టులో ఉన్నప్పుడు కేకేఆర్ రెండు టైటిల్స్ కూడా గెలుచుకుంది. రస్సెల్ 2014 నుండి కేకేఆర్ జట్టు తరపున ఆడుతున్నాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ ముందు రస్సెల్ ను కేకేఆర్ రూ.18 కోట్లకు రిటైన్ చేసుకుంది. 2025 ఐపీఎల్ సీజన్ లో ఈ విండీస్ ఆల్ రౌండర్ 167 పరుగులు మాత్రమే చేసి 8 వికెట్లు పడగొట్టాడు. వయసు ఎక్కువగా ఉండడంతో పాటు ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడం రస్సెల్ కు మైనస్ గా మారింది.
2025లో అజింక్య రహానే కెప్టెన్సీలోని కేకేఆర్ జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. 2024 లో శ్రేయాస్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ అద్భుతంగా ఆడి టైటిల్ గెలిచింది. 2025 ఐపీఎల్ సీజన్ లో కేకేఆర్ ప్లే ఆఫ్స్ కు



చేరకపోవడంతో 2026 ఐపీఎల్ సీజన్ లో కొత్త వ్యూహాలతో బరిలోకి దిగనుంది. 2026 ఐపీఎల్ సీజన్ కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ తమ కోచింగ్ సిబ్బందిలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేసింది. జట్టుకు కొత్త ప్రధాన కోచ్ గా అభిషేక్ నాయర్ నియమించిన కేకేఆర్.. గురువారం (నవంబర్ 13) షేన్ షేన్ వాట్సన్‌ను అసిస్టెంట్ కోచ్‌గా ప్రకటించింది. తాజాగా న్యూజిలాండ్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీని కొత్త బౌలింగ్ కోచ్‌గా నియమించుకున్నారు.

# ఒకే రోజు 16 వికెట్లు: సౌతాఫ్రికాను తిప్పేసిన జడేజా.. కోల్‌కతా టెస్టులో విజయం దిశగా టీమిండియా

**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతా వేదికగా ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టులో రెండో రోజు వికెట్ల వర్షం కురిసింది. శనివారం (నవంబర్ 15) ఒక్క రోజే ఏకంగా 16 వికెట్లు కూలడంతో మ్యాచ్ మూడో రోజే ఫలితం రానుంది. మొదట సౌతాఫ్రికా రెచ్చిపోయి టీమిండియాను 189 పరుగులకు ఆలౌట్ చేస్తే.. ఆ తర్వాత టీమిండియా బౌలర్లు అంతకుమించి అన్నట్టుగా వికెట్ల వర్షం కురిపించి గెలుపు దిశగా దూసుకెళ్తున్నారు. రెండో రోజు అట ముగిసే సమయానికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ లో 7 వికెట్ల నష్టానికి 93 పరుగులు చేసింది. క్రీజ్ లో కెప్టెన్ బవుమా (29), కార్బిన్ బాష్ (1) ఉన్నారు. ప్రస్తుతం సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ లో 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. టీమిండియాను కేవలం 189 పరుగులకే ఆలౌట్ చేసి ఫుల్ జోష్ లో రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ కు దిగిన సౌతాఫ్రికాకు ఎదరు దెబ్బలు తగిలాయి. టీ విరామానికి ముందే కుల్దీప్ యాదవ్ సఫారీ ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (11) ను ఎల్బీడబ్ల్యూ రూపంలో ఔట్ చేశాడు. టీ విరామం తర్వాత తొలి ఓవర్ లోనే మార్క్రమ్ (4)ను జడేజా పెవిలియన్ కు పంపడంతో 25 పరుగులకే సౌతాఫ్రికా తమ ఓపెనర్లను కోల్పోయింది. ఇదే ఊపును కొనసాగించిన జడేజా వరుస విరామాల్లో వియాన్ ముల్డర్ (11), టోనీ డి జోర్జీ (2), ట్రిస్టన్ స్టబ్స్ (5) లను ఔట్



చేయడంతో సగం జట్టును కోల్పోయిన సౌతాఫ్రికాను కష్టాల్లో పడింది. 60 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన సౌతాఫ్రికాను ఒక ఎండ్ లో బవుమా పోరాడినా మిగిలిన వారు ఎవరూ సహకరించలేదు. అక్షర్ పటేల్ వికెట్ కీపర్ కైల్ వెర్రెయిన్ (9)ను ఔట్ చేస్తే.. మార్కో జాన్సెన్ (13)ను ఆట చివర్లో కుల్దీప్ పెవిలియన్ కు చేర్చాడు. ప్రస్తుతం 29 పరుగులతో బవుమా పోరాడుతున్నాడు. ఇండియా బౌలర్లలో జడేజా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. కుల్దీప్ యాదవ్ రెండు.. అక్షర్ పటేల్ ఒక వికెట్ తీసుకున్నారు. బవుమా మూడో రోజు చివరి మూడు వికెట్లతో ఎలా పోరాడతాడనే దానిపై మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంది.
తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా బ్యాటింగ్ లో ఘోరంగా విఫలమైంది. సఫారీ బౌలర్ల ధాటికి మన బ్యాటర్లు పెవిలియన్ కు క్యూ కట్టారు. శనివారం (నవంబర్ 15) రెండో రోజు ఆటలో బ్యాటింగ్ లో చేతులెత్తేయడంతో తొలి ఇన్నింగ్స్ లో 189 పరుగులకే ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్ లో టీమిండియాకు కేవలం 30 పరుగుల ఆధిక్యం మాత్రమే లభించింది. 39 పరుగులు చేసిన రాహుల్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. సుందర్ (29), పంత్ (27), జడేజా (27) వచ్చిన మంచి ఆరంభాలను పెద్ద స్కోర్లుగా మలచడంలో విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో హార్మర్ నాలుగు.. జాన్సెన్ మూడు వికెట్లు పడగొట్టారు. హార్మర్,కార్బిన్ బాష్ లకు చెరో వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ లో సౌతాఫ్రికా 159 పరుగులకు ఆలౌటైంది.

# తెలుగు దర్శకుడి సలహా జాన్వీ వింటుందా?





అవును.. జాన్వీకపూర్ ని అతడు నియంత్రిస్తున్నాడు. ఫలానా పరిశ్రమలో మాత్రమే నటించాలని, తిరిగి హిందీ చిత్రసీమకు వెళ్లొద్దని సలహాలిస్తున్నాడు. సక్సెస్ కావాలంటే తెలుగు పరిశ్రమనే నమ్ముకోవాలని కూడా సూచించాడు. అయితే జాన్వీకపూర్ సదరు తెలుగు దర్శకుడి మాటలు వింటుందా? అతడు ఇచ్చిన సలహా ఏమిటి? అది నిజంగా అంత విలువైనదా? వివరాల్లోకి వెళితే..అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీకపూర్ ఇటీవల పూర్తిగా తెలుగు సినిమాలపైనే ఫోకస్ చేస్తున్నట్టు అనిపిస్తోంది. దీనికి కారణం బాలీవుడ్ లో ఈ అమ్మడికి అస్సలు ఏదీ కలిసి రాకపోవడమే. ఎన్నో ఆశలు పెట్టుకున్న పరమ్ సుందరి, సన్నీ సంస్కారికి తులసీ కుమారి లాంటి చిత్రాలు ఫ్లాపులయ్యాయి. అంతకుముందు కూడా కొన్ని వరుస యావరేజ్ సినిమాలతోనే సరిపెట్టుకుంది. హిందీ చిత్రసీమలో జాన్వీ కెరీర్ ఆశించినంతగా వెలగలేదనడానికి ఇవన్నీ సంకేతాలు. జాన్వీకి ఒకదాని వెంట ఒకటిగా అవకాశాలు వచ్చినా కానీ, ఇవేవీ బ్లాక్ బస్టర్లు కావడం లేదు. అందువల్ల రష్మిక మందన్న, కియరా రేంజులో దూసుకుపోవడం ఈ అమ్మడికి కుదరడం లేదు.అయితే తెలుగు దర్శకుడు, ఓదెలా 2 ఫేం అశోక్ తేజ ఇప్పుడు జాన్వీ కపూర్ కెరీర్ జర్నీపై చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిగ్గా మారాయి. అతడి ప్రకారం .. జాన్వీ ఇప్పుడు సరైన చోటులోనే ఉంది. జాన్వీకి హిందీలో కంటే తెలుగులోనే క్రేజ్ ఎక్కువ. అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలు గనుక ప్రజలు నెత్తిన పెట్టుకుంటారు. అందువల్ల జాన్వీ ఎదగాలని ఇక్కడ అందరూ పాజిటివ్ గా కోరుకుంటారు. అందువల్ల జాన్వీ టాలీవుడ్ అవకాశాలను వదులుకోకూడదని, ఇక్కడే కొనసాగాలని కూడా అశోక్ కోరుకున్నారు.అయితే అతడి వ్యాఖ్యలను కొందరు తప్పు పడుతున్నారు. జాన్వీ కపూర్ ని ఒకే పరిశ్రమకు కట్టుబడి ఉండాలని నియంత్రిస్తున్నారా? అని ప్రశ్నించారు. హద్దు దాటాడని కొందరు విమర్శించారు. అతడు ఆమె కెరీర్ గురించి మాట్లాడకూడదని కూడా అన్నారు.అయితే అశోక్ సలహాను జాన్వీ కపూర్ లైట్ తీసుకోకూడదు. అభిమానులూ అర్థం చేసుకోవాలి. అతిలోక సుందరి శ్రీదేవిని తెలుగు ప్రజలు తమ సొంత మనిషిగా, తమ ఇంటి ఆడపడుచుగా అభిమానించి ప్రేమిస్తారు. శ్రీదేవి కోసం చెవి కోసుకునే ఫ్యాన్స్ ఉన్నారు ఇక్కడ. మామ్ ఇప్పుడు లేకపోయినా .. తన కోసం ప్రారంభమైన అభిమాన సంఘాలు దశాబ్దాలుగా యాక్టివ్ గా కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నాయి. అందువల్ల తెలుగు రాష్ట్రాల్లో భారీ ఫ్యాన్ బేస్ జాన్వీకి అదనపు బలంగా మారుతుంది. ఒకవేళ జాన్వీకపూర్ హిందీ పరిశ్రమ మత్తులో అక్కడికి వెళ్లినా తనకు నటవారసురాళ్ల నుంచి బలమైన పోటీ ఉంది. అక్కడ గుంపులో గోవిందంలా తనను పట్టించుకునేవాళ్లు ఉండరు. ఇక్కడ అలా కాదు.. ప్రజలు జాన్వీలో శ్రీదేవిని చూసుకోవడానికి పోటీపడతారు. ఇవన్నీ జాన్వీ అర్థం చేసుకుంటుందనే భావిద్దాం.ఎన్టీఆర్ సరసన %-%దేవర-1%-%లో నటించిన జాన్వీ తదుపరి రామ్ చరణ్ పెద్దిలోను కీలక పాత్రతో మెప్పించనుంది. ఎన్టీఆర్, చరణ్ తర్వాత బన్ని, ప్రభాస్, సాయి ధరమ్ తేజ్ లాంటి హీరోలతో జాన్వీ అవకాశాలు అందుకోవడం కష్టమేమీ కాదని కూడా విశ్లేషిస్తున్నారు. చరణ్ సరసన పెద్ది చిత్రం నుంచి విడుదలైన తొలి సింగిల్ గ్లింప్స్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. దేవర తర్వాత పెద్ది కూడా పెద్ద విజయం సాధించి జాన్వీకి బిగ్ బూస్ట్ నిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.



ఐశ్వర్య రాజేష్ ఫ్యాషన్ స్టైల్ మనల్ని అసూయపడేలా చేస్తోంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com